1st Year Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
RNI : APTEL / 2023 / 89152
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
THE POWER OF PEN RK

సంపుటి : 03 సంచిక : 142
శనివారం 30 మే 2026 పేజీలు 8 వెల : రూ.3

Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.



## మహానాడు విజయాన్ని అందరికీ అంకితం చేస్తున్నా

### నారా లోకేశ్

విజయవంతంగా ముగిసిన టీడీపీ మహానాడు

తాను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అయిన తర్వాత జరిగిన తొలి మహానాడు అన్న లోకేశ్

టీడీపీ టీమ్ కృషి వల్ల మహానాడు విజయవంతం అయిందన్న లోకేశ్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 29)

తెలుగుదేశం పార్టీ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన మహానాడు నిన్న విజయవంతంగా ముగిసింది. ఈ నేపథ్యంలో టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ స్పందిస్తూ... మహానాడు విజయవంతం కావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని చెప్పారు. కోట్లాది మంది టీడీపీ కుటుంబ సభ్యుల ఆశీస్సులతో తాను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యానని... తాను ఈ పదవిని చేపట్టిన తర్వాత జరిగిన తొలి మహానాడు ఇదని అన్నారు. టీడీపీ టీమ్ కృషి వల్ల మహానాడు విజయవంతం అయిందని చెప్పారు.

మహానాడు 2026 విజయాన్ని పార్టీ నేతలు, కార్యకర్తలు, మహానాడు కమిటీలు, పార్టీ కార్యాలయ యంత్రాంగం, బ్యాక్ ఆఫీస్, సాంకేతిక సిబ్బంది, మీణ్బా, xణ్బా, అనుబంధ సంఘాలు, మీడియా మిత్రులు, సోషల్ మీడియా అభిమానులు, ఎన్ఆర్ఐలు, మిత్రపక్షాలు, ప్రజలు, భద్రతా సిబ్బంది అందరికీ అంకితం చేస్తున్నానని తెలిపారు. మీ కృషికి శిరస్సు వంచి నమస్కారం చేస్తున్నానని చెప్పారు. నెల్లూరులో జరగాల్సిన మహానాడును ప్రధాని మోదీ పిలుపుతో, అందరి ఆమోదంతో హైబ్రిడ్ విధానంలోకి మార్చామని లోకేశ్ తెలిపారు. సంక్షోభాలను అవకాశాలుగా మలుచుకోవడాన్ని చంద్రబాబు మనకు నేర్పారని... ఆ నేర్పును హైబ్రిడ్ మహానాడుకు ఉపయోగించి విజయవంతం చేశామని చెప్పారు. ఇప్పుడు ప్రతి ఇల్లు, ప్రతి పల్లె మహానాడుకు వేదిక అయిందని అన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తీర్మానం చేయడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశం అయిందని... ఇది మహానాడు సాధించిన మరో ఘన విజయమని చెప్పారు.



## జల వివాదాల పరిష్కారానికి సహకరించుకోండి

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, మే 29)

అంతర్రాష్ట్ర జల వివాదాలను పరస్పర సహకారం ద్వారా రాష్ట్రాలు పరిష్కరించుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీ సూచించారు. ప్రాజెక్టులకు సకాలంలో అనుమతులు ఇవ్వడం, సాంకేతికత ఆధారంగా పర్యవేక్షించడం మేలని చెప్పారు. కెన్-బెట్వా నదుల అనుసంధాన ప్రాజెక్టును ఈ విషయాల్లో ఆదర్శంగా తీసుకోవాలన్నారు. బుధవారం రాత్రి ఢిల్లీలో జరిగిన 'ప్రో యాక్టివ్ గవర్నెన్స్ అండ్ టైమ్‌లీ ఇంప్లిమెంటేషన్' (ప్రగతి) 51వ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. రైల్వే, విద్యుచ్ఛక్తి, రహదారుల రంగాలకు సంబంధించి తొమ్మిది రాష్ట్రాల్లో సుమారు రూ.30,000 కోట్ల వ్యయంతో చేపట్టిన ప్రాజెక్టుల పురోగతిని సమీక్షించారు. పనులను నిర్ణీత

# ఏపీలో రూ.22 వేల కోట్లతో భారీ విద్యుత్ కారిడార్..



### సీఎం చంద్రబాబు కీలక సమీక్ష

రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ కారిడార్‌కు ప్రతిపాదనలు

18 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్‌ను ప్రధాన గ్రిడ్‌కు అనుసంధానించేలా ప్రణాళిక

ప్రభుత్వ భవనాలు, పాఠశాలల్లో సోలార్ ప్యానెల్ల ఏర్పాటు వేగవంతం చేయాలని ఆదేశం

పీఎం సూర్యఘర్ పథకంలో ఏపీని అగ్రస్థానంలో నిలపాలని సీఎం సూచన

రాష్ట్రంలో పెట్టుబడుల ఆకర్షణకు వరల్డ్ ఎకనమిక్ ఫోరంతో కలిసి పనిచేయాలని నిర్ణయం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 29)


ఆంధ్రప్రదేశ్‌ను గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మార్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిని ప్రోత్సహించడంతో పాటు, దానిని సమర్థంగా గ్రిడ్‌కు అనుసంధానించేందుకు భారీ ప్రణాళికలు రచిస్తోంది. ఇందులో భాగంగా, సుమారు రూ.22 వేల కోట్ల వ్యయంతో



## పారిశ్రామిక కాలుష్య నివారణకు నిరంతర తనిఖీలు చేయాలి

(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 29)

'స్వచ్ఛ గోదావరి- పవిత్ర పుష్కరాల' నేపథ్యంలో అధికారులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు ఇచ్చారు. కాలుష్యరహిత గోదావరి, పుష్కరాల నిర్వహణకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. ఆరు జిల్లాల్లో 262 పుష్కర



## ఆ మూడు డిమాండ్లు ఒప్పుకుంటేనే డీల్.. ఇరాన్‌కు ట్రంప్ రెడ్ లైన్స్

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, మే 29)

ఇరాన్‌తో అణు ఒప్పందం విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన వైఖరిని స్పష్టం చేశారు. ఇరాన్ వద్ద ఉన్న అత్యధిక శుద్ధి చేసిన యురేనియం నిల్వల విషయంలో మూడు కఠినమైన షరతుల ను (రెడ్ లైన్స్) విధించారు. ప్రస్తుతం అమల్లో ఉన్న తాత్కాలిక కాల్పుల విరమణను

## మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు.. ధైర్యంగా ప్రకటించిన పార్టీ తెదేపా: మంత్రి అనిత



(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 29)

చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ధైర్యంగా ప్రకటించిన పార్టీ తెదేపా అని మంత్రి వంగలపూడి అనిత అన్నారు. రిజర్వేషన్లపై చట్టం అమల్లోకి రాకపోయినా పార్టీ నిర్ణయం తీసుకుందని చెప్పారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో అనిత మాట్లాడారు. "ఎన్టీఆర్ హయాంలో మహిళలకు ఆత్మగౌరవం.. చంద్రబాబు హయాంలో వారి ఆర్థిక గౌరవం పెరిగాయి. కోటి మంది మహిళలతో డ్వాక్రా సంఘాలు విరాజిల్లుతున్నాయి. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల అంశం 33 ఏళ్లుగా నానుతోంది. మహానాడును మహిళలకు అంకితం చేస్తున్నట్లుగా స్త్రీశక్తి థీమ్‌తో నిర్వహించారు. మహిళా రిజర్వేషన్లపై చట్టం అమల్లోకి రాకపోయినా పార్టీ నిర్ణయం తీసుకుంది" అని అనిత అన్నారు.

## గాలివాన బీభత్సం.. విద్యుత్ సరఫరా పునరుద్ధరణపై మంత్రి సమీక్ష



(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 29)

రాత్రి నుంచి పలుచోట్ల వర్షం, ఈదురుగాలుల వల్ల వివిధ ప్రాంతాల్లో విద్యుత్ సమస్యలు తలెత్తాయని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఉమ్మడి కృష్ణా, ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో కొన్నిచోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిందన్నారు. వర్షం కారణంగా కొన్నిచోట్ల విద్యుత్ పునరుద్ధరణకు ఆలస్యమవుతోందన్నారు. మధ్యాహ్నంలోగా విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు అధికారులను మంత్రి గొట్టిపాటి ఆదేశించారు. ఏ పనికి ఎంత సమయం పడుతుందో పర్యవేక్షించాలని



## అమెరికా డ్రోన్‌ను బూడిద చేసిన 'బాణం'.. ఏంటీ ఇరాన్ కొత్త ఆయుధం..?

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, మే 29)

ఇరాన్‌తో యుద్ధంలో అమెరికా లక్ష్యం ఏంటనేది కాసేపు పక్కనబెడితే.. ఈ ఘర్షణల్లో ఆ దేశానికి సైనికపరంగా జరుగుతున్న నష్టం మాత్రం అంతా ఇంతా కాదు. ముఖ్యంగా అమెరికాకు చెందిన అత్యంత ఖరీదైన ఆయుధాలను టెహ్రాన్ చాలా చౌకగా మసిచేస్తుండటం అగ్రరాజ్యానికి మరింత ఇబ్బందికరంగా మారుతోంది. ఇటీవల హర్మూజ్ సమీపంలో అమెరికాకు చెందిన ఎంక్యూ-9 రీపర్ డ్రోన్‌ను ఇరాన్ ఇలాగే కూల్చేసింది. ఇందుకోసం తాము స్థానికంగా అభివృద్ధి చేసిన కొత్త గగనతల రక్షణ వ్యవస్థను ఉపయోగించినట్లు టెహ్రాన్ పేర్కొంది. అదే 'అరాశ్ ఇ కమాన్‌గీర్'..!

**యుద్ధంలో తొలిసారి..**

హర్మూజ్ సమీపంలోని శత్రు డ్రోన్‌ను కూల్చేందుకు ఇరాన్ స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన 'అరాశ్ ఇ కమాన్‌గీర్' సిస్టమ్‌ను ఉపయోగించినట్లు ఐఆర్‌జీసీ అనుబంధ మీడియా సంస్థ ఓ కథనాన్ని ప్రచురించింది. ఇది అత్యంత సమర్థమైన వ్యవస్థ అని పేర్కొంది. అయితే, దాని సాంకేతిక వివరాలను మాత్రం బహిర్గతం చేయలేదు. అటు ఇరాన్ ప్రభుత్వం నుంచి గానీ, ఇటు ఐఆర్‌జీసీ నుంచి గానీ దీనిపై అధికారిక ప్రకటన రాలేదు. ఇది నిజమైతే గనుక.. యుద్ధ రంగంలో ఈ అరాశ్ గగనతల రక్షణ వ్యవస్థను ఉపయోగించడం ఇదే తొలిసారి అవుతుంది.

సాధారణంగా అమెరికాతో యుద్ధం ప్రారంభమైన నాటి నుంచి ఇరాన్ చౌకగా లభించే, వేగంగా మోహరించే



## మున్సిపాలిటీల్లో డంపింగ్ యార్డులు లేకుండా చేస్తాం: నారాయణ

గుంటూరు, విశాఖలో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు ఉన్నాయన్న నారాయణ

107 మున్సిపాలిటీల్లో ఫ్రెష్ వేస్ట్ ప్లాంట్లు ఏర్పాటు చేయబోతున్నామని వెల్లడి

వైసీపీ ప్రభుత్వం 150 లక్షల చెత్తను వదిలిపోయిందని విమర్శ

## పెట్టుబడుల ఆకర్షణలో... తమిళనాడుకు ఏపీ పోటీనిస్తుంది



(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 29)

పెట్టుబడుల ఆకర్షణలో ఆంధ్రప్రదేశ్ కచ్చితంగా తమిళనాడుకు ఆరోగ్యకరమైన పోటీ ఇస్తుందని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. పెట్టుబడిదారులను ఉద్దేశించి తమిళనాడు పరిశ్రమల శాఖ మంత్రి కీర్తన మాట్లాడిన వీడియోను ట్యాగ్ చేశారు. 'పెట్టుబడులను రాబట్టడంలో చొరవ చూపుతున్న మిమ్మల్ని అభినందిస్తున్నా. ప్రతి మంత్రీ తమ రాష్ట్రాన్ని మార్కెటింగ్ చేసుకోవడంపై దృష్టి పెట్టాలి. పెట్టుబడిదారులతో చర్చలు జరపడం, ఉపాధి కల్పించే వారిలో నమ్మకాన్ని పెంపొందించడం చాలా అవసరం. దేశ అభివృద్ధిని వేగవంతం చేయడంలో రాష్ట్రాలు చొరవ చూపడాన్ని ప్రధాని నరేంద్ర మోదీ కూడా ప్రోత్సహిస్తారు' అని లోకేశ్ పేర్కొన్నారు.

## వైకాపాను పాతాళంలో పాతిపెడతాం

మేం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని చెప్పుకోలేకే గతంలో ఓటమి

ఇక ఆ ఛాన్స్ జగన్‌కు ఇవ్వం

తాత వేటకొడవళ్లతో.. తండ్రి కత్తులతో రాజకీయం

జగన్ గొడ్డళ్లతో దాన్ని కొనసాగిస్తూ రాష్ట్రాన్ని నాశనం చేసేందుకు కుట్రలు

విధ్వంసం నుంచి వికాసం వైపు తీర్మానంలో విరుచుకుపడిన మంత్రి అచ్చెన్నాయుడు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 29)



'తెదేపా ప్రభుత్వంలో 2014-19 మధ్య చేసిన అభివృద్ధి, సంక్షేమాలను ప్రజల్లోకి తీసుకెళ్లలేక 2019లో ఓడిపోయాం. జగన్ చెప్పిన అసత్యాలను ప్రజలు నమ్మారు. ఇప్పుడు అలాంటి అవకాశాన్ని జగన్‌కు ఇవ్వం. ఆయన ఒకటి చెబితే మేం రెండు మాట్లాడతాం. వాస్తవాల్ని ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని చైతన్యపరుస్తాం. మళ్లీ జీవితంలో వైకాపా గెలవకుండా ఆ పార్టీని పాతాళంలో పాతిపెడతాం. పసుపుజెండాను నిలబెట్టుకుంటాం' అని వ్యవసాయశాఖ

## మొదటి పేజీ తరువాయి

# ఏపీలో రూ.22 వేల కోట్లతో భారీ విద్యుత్ కారిడార్..

'గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఫేజ్-3' నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఈ ప్రాజెక్టు ద్వారా 18 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీని ప్రధాన గ్రిడ్‌కు అనుసంధానించాలని లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు విద్యుత్ శాఖ పనితీరుపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రీన్ ఎనర్జీ కారిడార్, విద్యుత్ సరఫరా, పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ వంటి పథకాల అమలు పురోగతిపై విస్తృతంగా చర్చించారు.గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఫేజ్-3 కింద చేపట్టనున్న చర్యలపై సీఎం ఆరా తీయగా, అధికారులు పూర్తి వివరాలు అందించారు. రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే 18 గిగావాట్ల హరిత విద్యుత్‌ను ప్రధాన గ్రిడ్‌కు అనుసంధానించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇందులో 11 గిగావాట్ల సౌర విద్యుత్, 7 గిగావాట్ల పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్ ఉంటుందని వివరించారు.

ఈ కారిడార్ కోసం రాష్ట్రవ్యాప్తంగా 2,261 కిలోమీటర్ల మేర కొత్త ట్రాన్స్‌మిషన్ లైన్లు వేయనున్నట్లు వెల్లడించారు. దీంతో పాటు, 9,500 మెగావాట్ల సామర్థ్యంతో ముదిగుబ్బ, తలుపుల, రామాయపట్నం, పోరుమామిళ్ల, కొప్పాక ప్రాంతాల్లో ఐదు భారీ పూలింగ్ స్టేషన్లను నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, రాష్ట్రంలో 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని, దానికి అనుగుణంగా నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ కారిడార్ పూర్తయితే రాష్ట్రంలో ఏర్పాటయ్యే డేటా సెంటర్లకు నిరంతరాయ విద్యుత్ సరఫరా సాధ్యమవుతుందని, తద్వారా భారీ పెట్టుబడులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టును కాలపరిమితితో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

### పీఎం సూర్యఘర్ అమలులో వేగం పెంచాలి

ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం అమలులో ఏపీ ప్రస్తుతం దేశంలో నాలుగో స్థానంలో ఉందని, అగ్రస్థానానికి చేరేలా అధికారులు కృషి చేయాలని సీఎం ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన 1,35,821 ఇళ్లకు సోలార్ ప్యానెళ్లు అమర్చామని, మిగిలిన వాటిని ఆగస్టు నెలాఖరులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. బీసీ వర్గాలకు రూ.20 వేల సబ్సిడీతో 10 లక్షల ఇళ్లపై సోలార్ ప్యానెళ్లు బిగించే లక్ష్యాన్ని కూడా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ భవనాలపై 200 మెగావాట్ల సామర్థ్యంతో సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేసే పనులు వేగవంతం చేయాలన్నారు. రెస్కో మోడల్‌లో, నెట్ మీటరింగ్ విధానంలో ఈ ప్రక్రియ చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. పైలట్ ప్రాజెక్టు కింద చిత్తూరు జిల్లాలోని 78 గురుకుల పాఠశాలలను ఎంపిక చేసినట్లు చెప్పారు. అలాగే, 2,898 హాస్టళ్లు, స్కూళ్లలో 'నెట్ జీరో' విధానంలో సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు.

### సాంకేతికతతో విద్యుత్ నష్టాలకు చెక్

దేశంలోనే తొలిసారిగా స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీకి చెందిన 'ప్రవాహ్' సంస్థ సహకారంతో, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ల్యాబ్ ద్వారా 'డిజిటల్ ట్విన్ గ్రిడ్' రూపొందిస్తున్నామని అధికారులు సీఎంకు వివరించారు. ఏపీఈపీడీసీఎల్ పరిధిలో విద్యుత్ సాంకేతిక నష్టాలను తగ్గించేందుకు ఇది ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు.

మరోవైపు, రాష్ట్రంలో 131 ప్రాంతాల్లో 577 ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించినట్లు వెల్లడించారు. వచ్చే ఆరు నెలల్లో రాష్ట్రంలో గరిష్ట విద్యుత్ డిమాండ్ 12,226 మెగావాట్లకు చేరే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. ఈ ఏడాది మే 21న రాష్ట్రంలో అత్యధికంగా 15,016 మెగావాట్ల గరిష్ట డిమాండ్ నమోదైందని గుర్తుచేశారు.

### సీఎంతో వరల్డ్ ఎకనమిక్ ఫోరం బృందం భేటీ

సమీక్ష అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబుతో వరల్డ్ ఎకనమిక్ ఫోరం (డబ్ల్యూఈఎఫ్) ప్రతినిధుల బృందం భేటీ అయింది. ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేసిన దేశంలోనే తొలి థీమాటిక్ 'సెంటర్ ఫర్ ఫోర్త్ ఇండస్ట్రియల్ రెవల్యూషన్' కార్యాచరణపై చర్చించారు. గ్రీన్ ఎనర్జీ, ఎనర్జీ ట్రాన్సిషన్, సైబర్ రెసిలియెన్స్ వంటి అంశాలపై ఈ కేంద్రం అధ్యయనం చేయనుంది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, రాష్ట్రాన్ని గ్రీన్ ఎనర్జీ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ రంగాల్లో ప్రపంచ స్థాయి కేంద్రంగా తీర్చిదిద్దాలని సూచించారు. విశాఖ డేటా సెంటర్ కారిడార్, గ్రీన్ హైడ్రోజన్ పెట్టుబడులను జ4×= కార్యాచరణతో అనుసంధానం చేయాలని, ఫలితాలు సాధించేలా పనిచేయాలని ఆదేశించారు. వచ్చే దావోస్ సదస్సు నాటికి ఏపీ సాధించిన పురోగతిని ప్రపంచానికి చాటిచెప్పే స్థాయికి ఎదగాలని దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశాల్లో మంత్రి గొట్టిపాటి రవికుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# జల వివాదాల పరిష్కారానికి సహకరించుకోండి

కాలవ్యవధిలో పూర్తిచేయకపోవడం వల్ల ఖర్చు పెరగడమే కాకుండా ఆయా సదుపాయాలను ప్రజలు ఉపయోగించుకునే వీల్లేకుండా పోతుందని గుర్తుచేశారు. ఓడరేవులు, స్వచ్ఛభారత్ మిషన్ 2.0 వంటి ఇతర పథకాలపైనా సమీక్షించినట్లు గురువారం 'ఎక్స్' వేదికగా తెలిపారు. నదుల అనుసంధానం, జల సంరక్షణ, భూగర్భ జలాలను రీఛార్జి చేయడం, సమర్థ సాగునీటి వినియోగం వంటి రంగాల్లో కెన్-బెట్వా తరహా అవకాశాలను రాష్ట్రాలు గుర్తించాలని ప్రధాని సూచించారు.

### సౌర విద్యుత్తుకు ప్రాధాన్యం

"ఇళ్ల పైకప్పులపై సౌర విద్యుత్తు వ్యవస్థల ఏర్పాటును నగరాలు, పట్టణ ప్రాంతాల్లో ప్రోత్సహించాలి. ముఖ్యంగా నివాస సముదాయాలు, ప్రభుత్వ కార్యాలయాలపై దృష్టిపెట్టాలి. విద్యుత్తుపై వ్యయాన్ని తగ్గించి, ఇంధన భద్రత పెంచేందుకు, శుద్ధ ఇంధనాన్ని సామాజిక స్థాయిలో ప్రోత్సహించేందుకు ఇది అవసరం. ఓడరేవుల ఆధారిత అభివృద్ధి, భిన్న రవాణా వ్యవస్థల్ని సమీకృతం చేయడానికి నమూనాగా నిలిచేలా వధావాన్ (మహారాష్ట్ర) ఓడరేవును మెరుగుపరచాలి. ఇది కేవలం ఒక ఓడరేవులా కాకుండా దేశానికి ప్రవేశమార్గంగా, అంతర్గత జలవనరుల ద్వారా రవాణాకు కేంద్రంగా, అన్ని రకాల మార్గాలతో అనుసంధానం కలిగిన వ్యవస్థగా ఉండాలి. పౌర భాగస్వామ్యం పెంచి, ఫలితాలు స్పష్టంగా కనిపించేలా స్వచ్ఛభారత్ 2.0 ఉండాలి. ఘన వ్యర్థాల నిర్వహణ ప్రాజెక్టుల్ని వేగవంతం చేయాలి. ప్రాజెక్టుల్లో కాలహరణాన్ని నివారించడానికి అన్ని మంత్రిత్వ శాఖలు, విభాగాలు, రాష్ట్రాలు మరింత పురోగమన పథంలో వెళ్లాలి. పంట కాలువలను సౌరవిద్యుత్తు ప్యానెళ్ల అమరికకు వాడుకోవాలి. దానివల్ల నీరు ఆవిరి కాకుండా కూడా చూడవచ్చు" అని మోదీ చెప్పారు.

# పారిశ్రామిక కాలుష్య నివారణకు నిరంతర తనిఖీలు చేయాలి

పంచాయతీలను గుర్తించారు. మురుగురహిత పంచాయతీలుగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. మురుగు నీరు నేరుగా గోదావరిలో కలవకుండా ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. మున్సిపాలిటీ సామర్థ్యానికి తగిన విధంగా మురుగు శుద్ధి ప్లాంట్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. పీసీబీ మంజూరు చేసిన రూ.100 కోట్ల నుంచి కూడా నిధుల వినియోగించాలని ఆదేశించారు. రోజువారీ 104 మిలియన్ లీటర్ల మురుగునీరు జీవనదిని కలుషితం చేస్తోందన్నారు. ఇందులో గ్రామీణ ప్రాంతాల నుంచి 8.38 మిలియన్ లీటర్ల మురుగు నీరు గోదావరిలో కలుస్తోందని పేర్కొన్నారు. పారిశ్రామిక వ్యర్థాల్లో ఆంధ్ర పేపర్ మిల్లు వెదజల్లే రోజువారీ కాలుష్యమే 32 మిలియన్ లీటర్లు ఉంటుందన్నారు. నిత్యం గోదావరిలో కలిసే 13.24 మిలియన్ లీటర్ల ఆక్వా కాలుష్యం వీటికి అదనమని పేర్కొన్నారు. పారిశ్రామిక కాలుష్య నివారణకు నిరంతర తనిఖీలు చేయాలని సూచించారు. ఆర్టీజీఎస్ తరహా కంట్రోల్ రూం ద్వారా నిరంతరం ప్రత్యక్షంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. పర్యావరణ పరిరక్షణ టాస్క్ ఫోర్స్‌కి కంట్రోల్ రూం నిర్వహణ బాధ్యతలు అప్పగించారు.

# వైకాపాను పాతాళంలో పాతిపెడతాం

మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. మహానాడులో 'విధ్వంసం నుంచి వికాసం వైపు' తీర్మానంపై ఆయన ప్రసంగించారు. 'ప్రజలు అప్రమత్తంగా లేకపోతే రాష్ట్రానికి ఎంత ప్రమాదమో 2019 ఎన్నికలతో తెలిసింది. ఎవరో కొత్తగా పార్టీపెట్టి రాష్ట్రాన్ని ఉద్ధరిస్తామని చెబితే ప్రజలు నమ్మి అధికారాన్ని ఇచ్చారంటే అర్థం చేసుకోవచ్చు. కానీ తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని రూ.లక్ష కోట్లు దోపిడీ చేశారనే అభియోగం ఉన్న వ్యక్తికి ఓట్లు వేసి గెలిపించడం ప్రజలు చేసిన పొరపాటు' అన్నారు.

# ఆ మూడు డిమాండ్లు ఒప్పుకుంటేనే డీల్.. ఇరాన్‌కు ట్రంప్ రెడ్ లైన్స్

పొడిగించి, ఆ ప్రాంతంలో స్థిరత్వం తీసుకువచ్చేందుకు దౌత్యపరమైన చర్చలు తీవ్రమైన నేపథ్యంలో ట్రంప్ ఈ డిమాండ్లను ముందుకు తెచ్చారు.

### అవే మూడు రెడ్ లైన్స్

అమెరికా నివేదికల ప్రకారం ట్రంప్ విధించిన మూడు షరతులు ఇరాన్ యురేనియం నిల్వలపైనే ప్రధానంగా కేంద్రీకృతమై ఉన్నాయి.

1. ఇరాన్ తన యురేనియం నిల్వలను పూర్తిగా అమెరికాకు బదిలీ చేయాలి.
2. లేదా, అంతర్జాతీయ పర్యవేక్షణకు వీలయ్యేలా ఆ నిల్వలను ఇరాన్ భూభాగంలోనే ధ్వంసం చేయాలి.
3. లేదంటే, ఇరు పక్షాలు అంగీకరించిన మరో ప్రదేశంలోనైనా వాటిని నిర్మూలించాలి.

అణ్వాయుధాల తయారీకి దగ్గరగా ఉన్న యురేనియం నిల్వల విషయంలో వాషింగ్టన్ ఏమాత్రం రాజీపడబోదని ఈ షరతులు తెలియజేస్తున్నాయి. ఇరాన్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ అణ్వాయుధ దేశంగా మారకుండా చూడటమే తమ అంతిమ లక్ష్యమని, ఈ విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని ట్రంప్ పదేపదే స్పష్టం చేస్తున్నారు.

### నేపథ్యం, తాజా పరిణామాలు

2026 ప్రథమార్ధంలో ఇరు దేశాల మధ్య ప్రత్యక్ష సైనిక ఘర్షణల తర్వాత ఈ చర్చలు తిరిగి ఊపందుకున్నాయి. ప్రస్తుతం అమల్లో ఉన్న 60 రోజుల తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందాన్ని పొడిగించే లక్ష్యంతో ఈ చర్చలు కొనసాగుతున్నాయి. కీలకమైన హర్మూజ్ జలసంధిని అంతర్జాతీయ నౌకా రవాణాకు తిరిగి తెరవడం, కొన్ని ఆంక్షలను సడలించడం, ఇరాన్ అణు కార్యక్రమాన్ని పరిమితం చేయడం వంటి అంశాలు కూడా చర్చల్లో ఉన్నాయి.మే 29, 2026 నాటికి, కాల్పుల విరమణ పొడిగింపు అంశం పరిశీలనలో ఉంది. రాబోయే వారాల్లో అణు సమస్యలపై తుది నిర్ణయం వెలువడే అవకాశం ఉంది. యురేనియం స్థాయులపై కొంత రాజీకి ఇరాన్ సుముఖత చూపుతున్నప్పటికీ, శుద్ధి హక్కులు, ఆంక్షల ఉపసంహరణ వంటి విషయాల్లో ఇరు పక్షాల మధ్య ఇంకా గణనీయమైన భేదాభిప్రాయాలు ఉన్నాయి.

మరోపక్క, ఒప్పందం కుదుర్చుకోవడంలో తొందరపడొద్దని ట్రంప్ తన అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు వైట్‌హౌస్ వర్గాలు తెలిపాయి. దౌత్యం విఫలమైతే సైనిక చర్యకు సిద్ధంగా ఉన్నామని కూడా ఆయన హెచ్చరించారు. ఇరాన్ అణు సామర్థ్యానికి వ్యతిరేకంగా బలమైన హామీలు ఉండాలని ఇజ్రాయెల్ వంటి మిత్రదేశాలు కోరుతుండగా, ఒప్పందం విషయంలో మెతక వైఖరి వద్దని కొందరు రిపబ్లికన్ చట్టసభ సభ్యులు ట్రంప్‌పై ఒత్తిడి తెస్తున్నారు.

# గాలివాన బీభత్సం.. విద్యుత్ సరఫరా పునరుద్ధరణపై మంత్రి సమీక్ష

అధికారులకు సూచించారు. ప్రజలు విద్యుత్ ప్రమాదాలకు గురికాకుండా అప్రమత్తత సందేశాలు పంపాలని ఆదేశించారు.ప్రజలకు ఏ సమస్య ఉన్నా 1912 టోల్‌ఫ్రీ నెంబర్‌ను సంప్రదించవచ్చని సూచించారు. విజయవాడలో విద్యుత్ తీగ తెగిపడి హోంగార్డు మృతి చెందడం పట్ల మంత్రి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హోంగార్డు కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఉభయగోదావరి జిల్లాల్లో ఒకటి, రెండు గ్రామాలు మినహా విద్యుత్ సరఫరా పునరుద్ధరించామని అధికారులు మంత్రికి వివరించారు. మిగిలిన ప్రాంతాల్లో మధ్యాహ్నంలోపు పునరుద్ధరిస్తామని అధికారులు తెలిపారు.

# అమెరికా డ్రోన్‌ను బూడిద చేసిన 'బాణం'.. ఏంటీ ఇరాన్ కొత్త ఆయుధం..?

స్వదేశీ రక్షణ వ్యవస్థలనే వినియోగిస్తోంది. గతంలో అమెరికాకు చెందిన అత్యాధునిక క్షిపణులను షాహెద్ వంటి డ్రోన్లతో అడ్డుకున్న సంగతి తెలిసిందే. దీనివల్ల సుదీర్ఘకాలం యుద్ధం కొనసాగితే ఆర్థిక భారం పడకుండా ఉంటుందనేది ఇరాన్ భావన. ఇప్పుడు కూడా ఇలాగే 'అరాశ్' వ్యవస్థను ఉపయోగించి ఉండొచ్చని రక్షణ రంగ నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

### ఆ వీరుడి పేరు మీదుగా..

పర్షియన్ పురాణాల ప్రకారం 'అరాశ్: ది ఆర్చర్' అనే ఓ యోధుడు ఉండేవాడట. పశ్చిమ దేశాల ప్రభావం ఇరాన్‌పై పడకుండా ఉండేందుకు అతడు పోరాడినట్లు చెబుతారు. ఈ క్రమంలోనే మధ్య ఆసియా, ఇరాన్ మధ్య అతడు బాణంతో సరిహద్దు గీసినట్లు పేర్కొంటారు. ప్రాణాలు అర్పించి మరీ అరాశ్ ప్రయోగించిన ఆ బాణం.. కొన్ని రోజుల పాటు వందల మైళ్లు ప్రయాణించి చివరకు మధ్య ఆసియాలోని ఓ నది ఆవల ఉన్న చెట్టును తాకినట్లు పురాణ గాథలు చెబుతున్నాయి. అక్కడి వరకు ఇరాన్ సరిహద్దు అని అరాశ్ చెప్పినట్లయ్యింది. ఆ వీరుడు పేరు మీదుగానే ఇరాన్ తమ సరికొత్త గగనతల రక్షణ వ్యవస్థకు 'అరాశ్ ఇ కమాన్‌గీర్' అని పేరు పెట్టింది.

### ఎలా పనిచేస్తుంది..?

తక్కువ బడ్జెట్‌లో ఇరాన్ అభివృద్ధి చేసిన ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలో 'అరాశ్' కీలక ముందడుగు అని రక్షణరంగ నిపుణులు పేర్కొంటున్నారు. దీని సామర్థ్యాలేంటో పూర్తిగా బయటకు రానప్పటికీ.. కొంతమంది విశ్లేషకులు దీని పనితీరును అంచనా వేస్తూ పలు నివేదికలు రూపొందించారు. సాధారణ గగనతల రక్షణ వ్యవస్థల మాదిరిగా.. ఇది రాడార్లు, లాంచ్ బ్యాటరీలపై ఆధారపడి పనిచేయదు. రాడార్ సైట్లు ఇచ్చే నిర్దిష్ట మార్గదర్శకాలపై ఆధారపడదు. ఎలక్ట్రో ఆప్టికల్ లేదా హీట్-సీకింగ్ గైడెన్స్ వ్యవస్థల వినియోగించుకుంటుంది. ఇందులోని ఇంటర్‌సెప్టర్ కొన్ని గంటల పాటు గాల్లో తిరుగుతూ శత్రు డ్రోన్లు, విమానాలను గుర్తిస్తుంది. అవి కన్పించగానే పేల్చేస్తుంది. వీటిని తయారు చేయడం, మోహరించి ఉపయోగించడం చాలా తేలిక అని నిపుణులు చెబుతున్నారు. తాజాగా ఈ వ్యవస్థ కూల్చిన ఎంక్యూ-9 డ్రోన్ విలువ దాదాపు 16 మిలియన్ డాలర్ల నుంచి 30 మిలియన్ డాలర్ల వరకు ఉంటుంది. దీన్ని బట్టి చూస్తే ఇరాన్ చౌకగా కొడుతున్న దెబ్బకు అమెరికా ఏమేర నష్టపోతోందో అర్థం చేసుకోవచ్చు.

# మున్సిపాలిటీల్లో డంపింగ్ యార్డులు లేకుండా చేస్తాం: నారాయణ

(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 29)

రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలను డంపింగ్ యార్డులు లేని పట్టణాలుగా మార్చేందుకు యత్నిస్తున్నామని ఏపీ మంత్రి నారాయణ చెప్పారు. ప్రస్తుతం గుంటూరు, విశాఖలో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు ఉన్నాయని తెలిపారు. మరో ఆరు ప్లాంట్లను నెలకొల్పబోతున్నామని వెల్లడించారు. ఈలోగానే 107 మున్సిపాలిటీల్లో ఉత్పత్తి అయ్యే చెత్త నిర్వహణ కోసం ఫ్రెష్ వేస్ట్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. చెత్తను బయోగ్యాస్, కంపోస్ట్ గా మారుస్తామని చెప్పారు.

గత ప్రభుత్వం ప్రజల నుంచి చెత్త పన్ను వసూలు చేసిందని... అయినా 150 లక్షల చెత్తను వదిలిపోయిందని నారాయణ విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం వదిలేసిన చెత్తను తాము తొలగిస్తున్నామని చెప్పారు. మున్సిపాలిటీల చెత్తను స్వచ్ఛమైన శక్తిగా మార్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. వ్యర్థాల నుంచి కూడా సంపద సృష్టించడం కూటమి ప్రభుత్వ విధానమని చెప్పారు.

# పెట్టుబడుల ఆకర్షణలో... తమిళనాడుకు ఏపీ పోటీనిస్తుంది

లోకేశ్ పోస్టుకు కీర్తన స్పందించారు. 'తమిళనాడు ప్రజలకు, ముఖ్యంగా నేను ప్రాతినిధ్యం వహిస్తున్న యువతకు అవకాశాలు కల్పించడానికి.. చిత్తశుద్ధి, వినయం, పట్టుదలతో కష్టపడి పనిచేస్తూనే ఉంటాను' అని పేర్కొన్నారు.

# మహానాడు విజయవంతం

## జిల్లా అధ్యక్షులు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, మే 29)



రాష్ట్ర నలుమూలలకు వ్యాపించే విధంగా జరిగిన మహానాడు పూర్తిగా విజయవంతమైందని రాష్ట్రవ్యాప్తంగా 24 లక్షల మంది పాల్గొన్నారు అని జిల్లాలో కూడా విజయవంతమైందని జిల్లా అధ్యక్షులు కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. రాంనగర్‌లోని పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ తొలిత క్లస్టర్ స్థాయిలో జరపాలని చెప్పినప్పుడు కొంత సంకోచించినప్పటికీ ఆచరణలో సాధ్యమైందని ఎక్కువమంది తెలుగుదేశం పార్టీ సభ్యులు ఈ మహానాడులో పాల్గొన్నారని తెలిపారు. తెలుగుదేశంపార్టీ ని ముందుకు తీసుకెళ్లే భాగంగా దూర దృష్టితో ఆలోచన చేసి ఈ కార్యక్రమం చేపట్టారని, అన్న నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం సమయంలో మహిళలకు సమానహక్కు కావాలని కోరారని అదే విధంగా మహానాడులో మహిళలకు 33% స్త్రీ శక్తి పథకంతో రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పటం సంతోషాన్నిచ్చిందని అన్నారు. ప్రతిపక్ష పార్టీ రాష్ట్ర అభివృద్ధికి సహకరించాల తప్ప విమర్శలు చేయటం సమంజసం కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కోటారి నాగేశ్వరరావు, మహిళా నాయకురాలు బీరం అరుణ, తంజావూరు శ్రీనివాసరావు, కసుకుర్తి అంకరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఒంగోలులో జాబ్ మేళా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 29)



జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, హర్షిణి డిగ్రీ కళాశాల వారి సంయుక్త ఆధ్వర్యంలో ఒంగోలు నందు జాబ్ మేళా నిర్వహించడం జరిగినది. ఈ జాబ్ మేళాకు ప్రముఖ కంపెనీలైన, ఆక్సిస్ బ్యాంకు, హెటిరో డ్రగ్స్, డాక్టస్ బిజినెస్ సోలుషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఇండో సోలార్ ప్రవేట్ లిమిటెడ్, జేకే టైర్స్, టాటా ఎలక్ట్రకిన్స్, చోళ గోల్డ్ లోన్ ప్రతినిధులు హాజరవడం జరిగింది. ఈ కంపెనీలకు (287) మంది హాజరుకాగా వారిలో 112 మంది కంపెనీలకు ఎంపిక అవడం జరిగిందని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి జే రవితేజ, కళాశాల ప్రిన్సిపాల్ దండే ఆంజనేయులు తెలియజేశారు. కళాశాల చెర్మెన్ గోరంట్ల రవికుమార్ మాట్లాడుతూ నైపుణ్యాభివృద్ధి సంస్థ వారు నిర్వహించే జాబ్ మేళాలను, శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని, అదే విధంగా హాజరైన యువత అందరూ వారి వారి విద్యార్హత, వారి అనుభవాన్ని బట్టి ఉద్యోగాలు పొంది మంచి అత్యుత్తమైన స్థానాలు పొందాలని ఇటువంటి జాబ్ మేళాలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉపాధి అధికారి రమాదేవి , స్కిల్ డెవలప్మెంట్ సిబ్బంది , కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



ప్రకాశం



మార్కాపురం



బాపట్ల

షణ్ముఖ

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు  తెలుగు దినపత్రిక

30.05.26  శనివారం




## ఇంధనపొదుపు మార్గదర్శి జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత

### పొదిలిలో జరిగిన నియోజకవర్గ స్థాయి పిజిఆర్ఎస్ కార్యక్రమానికి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డితో కలిసి బస్సులో ప్రయాణం

(షణ్ముఖ వెలుగు, పొదిలి, మే 29)

ఇంధనపొదుపు మార్గదర్శిగా మార్కాపురం జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత నిలిచారు. శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పొదిలి పట్టణంలోని రథం రోడ్డులో గల శ్రీ సాయి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి అంతర్జాతీయంగా ఉన్న ఇంధన పరిస్థితుల దృష్ట్యా భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, (తరువాయి 4లో...)



## తిరుమల వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న యువ నేత కందుల విగ్నేష్‌రెడ్డి

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం, మే 29)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కుమారుడు, యువ నాయకుడు కందుల విగ్నేష్ రెడ్డి గురువారం విదేశాల నుండి ఇండియాకు తిరిగి వచ్చాడు. చెన్నై ఎయిర్‌పోర్టుకు చేరుకున్న విగ్నేష్‌రెడ్డి తొలుత కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని శుక్రవారం తెల్లవారుజామున దర్శించుకున్నారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి వేద ఆశీర్వచనాలు అందుకుని, స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. (తరువాయి 4లో...)

# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలతో మాకేం పని గుంటుపల్లిలో "గబ్బు" పంచాయితీ...

ఇళ్ళ మధ్య, రోడ్డు మార్జిన్‌లో పేడ దిబ్బ

దిబ్బ తొలగింపుకు 5 నెలలుగా పోరాటం

పీసీపల్లి మండలంలో స్వచ్ఛభారత్ ఎక్కడ అంటున్న ప్రజలు

నిద్రావస్థలో కార్యదర్శి, ఎంపిడిఓ

పోలీస్ స్టేషన్‌కు చేరిన దిబ్బ పంచాయితీ

ఘర్షణలు జరిగే పరిస్థితులున్నా పట్టించుకోని పంచాయతీ అధికారులు

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, మే 29)

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె పవన్ కళ్యాణ్ ఆదేశాలతో మాకేం పని విధులకు వచ్చామా, అందినకాడికి దండుకున్నామా అన్న చందంగా ఉంది పీసీపల్లి మండల పరిషత్ అధికారుల పరిస్థితి...ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు పరిసరాల పరిశుభ్రతకు పెద్ద పీట వేశారు. ప్రత్యేకంగా స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా నిధులు కేటాయించి గ్రామాల్లో మురికి గంటలు, ఇళ్ళ మధ్య పేడ దిబ్బలు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

కానీ పీసీపల్లి మండల పరిషత్ అధికారులు పవన్‌కళ్యాణ్ ఆదేశాలతో మాకేం పని అని స్వచ్ఛ భారత్ నిధుల్లో వాటాలు వస్తే చాలన్న విధంగా వ్యవహరిస్తూ గ్రామాల్లో అపరిశుభ్రతకు ఆజ్యం పోస్తున్నారు. పీసీపల్లి మండలం గుంటుపల్లి పంచాయతీ మూలెవారిపల్లిలో ఆర్అండ్‌బి రోడ్డు పక్కన సర్వే నెంబర్ 687/8లో గవిరెడ్డి లక్ష్మమ్మ, నాగూర్ రజిని లకు 2005లో రెవిన్యూ అధికారులు పట్టా ఇచ్చారు. ఆ స్థలంలో వారిరువురు ఇళ్ళు నిర్మించుకున్నారు. కానీ ఆ ఇళ్ళ మధ్య ఆర్అండ్‌బి రోడ్డు మార్జిన్ లో రోడ్డుకు అవతల వైపు ఉండే భీమవరపు రోశమ్మ కుటుంబ సభ్యులు పేడ దిబ్బ వేస్తున్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలతో ఇళ్ళ మధ్య ఉన్న పేడ దిబ్బ తొలుగుతుందని లక్ష్మమ్మ, రజిని లు ఆశించారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పేడ దిబ్బను తొలగించాలని గుంటుపల్లి పంచాయతీ కార్యదర్శి, ఈఓఆర్‌డి, ఎంపిడిఓలకు ఫిర్యాదు చేశారు. 5 నెలలుగా పేడ దిబ్బను తొలగించాలని అధికారుల చుట్టూ తిరుగుతున్నా వారి చెవికెక్కడం లేదు. స్వచ్ఛ భారత్ నిధుల్లో ఎలా వాటాలు పొందాలనే ఆలోచనే తప్ప పరిశుభ్రత గురించి అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

**స్టేషన్‌కు చేరిన పంచాయతీ...**

పేడదిబ్బ విషయమై మూడు కుటుంబాల మధ్య తరచూ వివాదాలు జరుగుతున్నాయి. దిబ్బను తొలగించాలని లక్ష్మమ్మ, రజని కుటుంబీకులు 5 నెలలుగా అధికారులతో అలుపెరుగని పోరాటం చేస్తున్నారు. కానీ మండల పరిషత్ అధికారులు వారి మొర ఆలకించడం లేదు. అమరావతి, హైదరాబాద్‌లో ఉండే డిప్యూ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలను మేము అమలు చేయాలా అని అధికారులు బాధితులతో ఎదురు ప్రశ్నలు వేస్తున్నారంటే మండల పరిషత్ అధికారుల్లో నిర్లక్ష్యం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకవచ్చు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, యువనేత లోకేష్ లకు మంచి పేరు వచ్చే విధంగా అధికారులు పని చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి పలు సందర్భాల్లో అధికారులను హెచ్చరిస్తున్నా విన్నామా....పోయామా అన్న చందంగా అధికారులు వ్యవహరిస్తుండడం విస్మయాన్ని కల్గిస్తుంది.


**స్వచ్ఛ భారత్‌కు టీచర్లు తూట్లు......**


ఆర్అండ్‌బి రోడ్డు పక్కన పేడ దిబ్బ వేసిన రోశమ్మ కుమారులు, కోడళ్ళు ప్రభుత్వ ఉపాధ్యాయులు. ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సిన ఆ ఉపాధ్యాయులు కార్యదర్శి నుండి ఎంపిడిఓ వరకు అధికారులను బ్లాక్ మెయిల్ చేస్తూ పేడ దిబ్బ తీసేదేలేదంటూ బాధితులను బెదిరిస్తున్నారనే విమర్శలున్నాయి. ప్రభుత్వ ఉద్యోగులు స్వచ్ఛ భారత్ కార్యక్రమానికి తూట్లు పొడుస్తున్నా జిల్లా పంచాయతీ అధికారి పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి.

**ఎమ్మెల్యేను కలవనున్న బాధితులు...**

ప్రభుత్వ స్థలంలోని పేడ దిబ్బను తొలగించలేని దుస్థితిలో అధికారులు ఉన్నారు. ఎప్పుడు ఏం జరుగుతుందోననే భయంతో బాధితులు పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు మాత్రం పంచాయతీ అధికారులు, ఎంపిడిఓ దిబ్బను తొలగించాలని వారికి పోలీసు సెక్యూరిటీ కావాలంటే ఇస్తామని పోలీసులు చెబుతున్నట్లు బాధితులు తెలిపారు. చెప్పులరిగేలా అధికారుల చుట్టూ తిరుగుతున్నా వారు కనికరించడం లేదని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డిని కలిసి మా బాధ చెప్పుకుంటామని బాధితులు లక్షమ్మ, రజని లు వెలుగు ప్రతినిధికి తెలిపారు. ఇప్పటికైనా జిల్లా పంచాయతీ అధికారి, కలెక్టర్ స్పందించి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలను ఖాతరు చేయని పీసీపల్లి మండలపరిషత్ అధికారుల పై చర్యలు తీసుకుని స్వచ్ఛ భారత్ మిషన్ లక్ష్యానికి తూట్లు పడకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి ని వెలుగు ప్రతినిధి వివరణ కోరగా రోడ్డు మార్జిన్‌లో పేడ దిబ్బ వేసిన వారికి రెండు పర్యాయాలు నోటీసులు ఇచ్చామన్నారు. పేడ దిబ్బ వేసిన వారి కుమారులు ప్రభుత్వ ఉపాధ్యాయులై ఈ విధంగా వ్యవహరించడం భావ్యం కాదని, మేము చెప్పినా వినలేదన్నారు. మేమే ఎమ్మెల్యే దగ్గరకు వెళ్ళి పేడ దిబ్బ విషయమై చర్యలు తీసుకోమని కోరతామని తెలిపారు.







## ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికే పల్లెనిద్ర

### జిల్లా కలెక్టర్ పి రాజాబాబు




(షణ్ముఖ వెలుగు, కొరిశపాడు, మే 29)

గ్రామస్థాయిలో ప్రజలతో ముఖాముఖి చర్చించి వారి సమస్యలను సత్వరం పరిష్కరించేందుకే ' పల్లెనిద్ర ' కార్యక్రమాన్ని చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ పి రాజాబాబు చెప్పారు. శుక్రవారం ఆయన కొరిశపాడు మండలంలోని పి గుడిపాడు గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారితో కలిసి గ్రామస్తులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారు ప్రస్తావించిన సమస్యలను ఓపికతో విని వాటి పరిష్కారానికి అప్పటికప్పుడే అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను, ముఖ్యంగా మనమిత్ర, అవేర్ యాప్లను వినియోగించుకోవాలని, నిరుద్యోగులకు ఉపాధి కల్పించేలా అమలు చేస్తున్న (తరువాయి 4లో...)

## మాజీ జెడ్పిటిసి ఆవులూరి నాగేశ్వరి హఠాన్మరణం

(షణ్ముఖ వెలుగు, పొదిలి, మే 29)

పొదిలికి చెందిన తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి ఆవులూరి యలమంద సతీమణి మాజీ జెడ్పిటిసి ఆవులూరి నాగేశ్వరి (52) శుక్రవారం తీర్థయాత్రలకు వెళ్లి అక్కడ హఠాన్ మరణం చెందారు.





## ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలి


### డిఈఓ సుబ్బారావుకు వినతి



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, మే 29)

మార్కాపురం జిల్లాకు నూతన జిల్లా విద్యాశాఖ అధికారిగా నియమించబడిన సామా సుబ్బారావు శుక్రవారం స్థానిక నారాయణ టెక్నో స్కూల్ నందు ఏర్పాటు చేసిన విద్యాసమీక్ష కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా గిద్దలూరు డివిజన్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర, జిల్లా, మండల నాయకత్వం స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేసి ఘన సన్మానం చేశారు. అనంతరం ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కార్యదర్శి డాక్టర్ మొర్రి పిచ్చయ్య డీఈవోను కోరారు. ఉపాధ్యాయ సమస్యల పరి ష్కారానికి ప్రాధాన్యం ఇస్తామని ఆయన చెప్పినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కార్యదర్శి మాధవి దేవి, సిపిఎస్ జిల్లా కన్వీనర్ ఆవుల రాజు, కుటుంబ సంక్షేమ డైరెక్టర్ వేమయ్య, సీనియర్ నాయకులు జయచంద్రారెడ్డి, గిద్దలూరు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రామచంద్రారెడ్డి, బాల వెంకటేశ్వర్లు, రాచర్ల మండల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు రఘురాం, రంగారెడ్డి, కొమరోలు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకటేశ్వర్లు, కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు ఖాదర్, మురళీధర్ రెడ్డి, ట్రెజరర్ శ్రీనివాసరెడ్డి, హరి ప్రసాద్, జిల్లా కౌన్సిలర్స్ వెంకటేశ్వరరెడ్డి, ఈ వెంకటేశ్వర్లు, సభ్యులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.

## జగన్మోహన్‌రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే తాటిపర్తి






(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, మే 29)

పెద్దారవీడు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా సభ్యులు దుగ్గెంపూడి జగన్మోహన్‌రెడ్డి ఇటీవల జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో గాయపడి, ప్రస్తుతం ఇంట్లోనే ఉంటూ విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న యర్రగొండపాలెం ఎమ్మెల్యే, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ శుక్రవారం వారి నివాసానికి వెళ్లి జగన్మోహన్ రెడ్డిని పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ధైర్యం చెప్పారు. ప్రమాదం జరిగిన తీరును, ప్రస్తుతం అందుతున్న వైద్య సహాయాన్ని అడిగి తెలుసుకుంటూ, త్వరలోనే పూర్తి ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పెద్దారవీడు మండల వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గాదె వెంకటరెడ్డి మృతి పట్ల వైయస్ జగన్ దిగ్భ్రాంతి



(షణ్ముఖ వెలుగు, పర్చూరు, మే 29)

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి గాదె వెంకటరెడ్డి మృతి పట్ల మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దీర్ఘకాలం ప్రజా జీవితంలో కొనసాగుతూ ప్రజలకు సేవలందించిన గాదె వెంకటరెడ్డి మరణం రాజకీయ రంగానికి తీరని లోటని వైయస్ జగన్ పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్ర రాజకీయాల్లో ఆయన తనదైన ముద్ర వేసుకున్నారని, ప్రజల సమస్యలపై ఎప్పుడూ స్పందించే నాయకుడిగా గుర్తింపు పొందారని తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి, తన తండ్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డితో గాదె వెంకటరెడ్డికి ఎంతో సన్నిహిత అనుబంధం ఉందని వైయస్ జగన్ గుర్తు చేసుకున్నారు. వైఎస్సార్‌తో కలిసి ప్రజా సమస్యలపై పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. గాదె వెంకటరెడ్డి కుటుంబ సభ్యులకు వైయస్ జగన్ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# మాజీ జెడ్పిటిసి ఆవులూరి నాగేశ్వరి హఠాన్మరణం





ఇటీవల ఆమె కుమారుడు వివాహం అనంతరం చేసుకున్న మొక్కుబడిలో భాగంగా తమ కుటుంబ సభ్యులతో కలిసి బద్రీనాథ్, కేదార్‌నాథ్ తీర్థయాత్రలకు కొద్ది రోజుల క్రితం బయలుదేరారు. అయితే ఆమె బద్రీనాథ్ యాత్ర ముగించుకుని కేదార్నాథ్ వెళ్లే క్రమంలో ఆక్సిజన్ అందక ఆమె తీవ్ర ఇబ్బంది పడ్డారు. దీంతో వెంట ఉన్న బంధుమిత్రులు స్పందించి ఆమెను రుద్ర ప్రయాగ హాస్పటల్‌కు తీసుకొని వెళ్లే లోపే మార్గమధ్యంలో ఆమె మృతి చెందారు. సమాచారం అందుకున్న ఇంటి వద్ద ఉన్న ఆమె భర్త టిడిపి నాయకులు ఒక్కసారిగా షాక్‌కు గురై తీవ్ర కలత చెందారు. మాజీ జెడ్పిటిసి మరణ వార్త తెలుసుకున్న మండల, పట్టణానికి చెందిన పార్టీలకు అతీతంగా నాయకులు దిగ్భ్రాంతికిలోనై ఆవులూరి యలమందను పరామర్శించారు. ఈమె 2001 నుండి 2006 వరకు తెలుగుదేశం పార్టీ తరపున పొదిలి మండల జడ్పిటిసిగా ఎన్నికయ్యారు. ఆమెకు ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

**యలమందను పరామర్శించిన ఎమ్మెల్యే కందుల**

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రైతు కార్యదర్శి ఆవులూరి యలమంద సతీమణి మాజీ పొదిలి జెడ్పిటిసి సభ్యురాలు ఆవులూరి నాగేశ్వరి కేదార్ నాథ్ ఆలయాన్ని సందర్శించి తమ మొక్కును తీర్చుకోవడానికి వెళ్ళినప్పుడు పరిస్థితి విషమించటంతో హాస్పిటల్ వెళ్లే లోపే అకాల మరణం పొందారు. ఆ దుర్వార్త తెలుసుకున్న వెంటనే స్పందించిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సంబంధిత ఢిల్లీలోని అధికారవర్గాలతో మాట్లాడి త్వరలోనే ఆమె పార్థివ దేహాన్ని పొదిలికి తీసుకురావడానికి చర్యలు చేపట్టారు. పొదిలిలోని ఆవులూరి యలమంద నివాసానికి చేరుకుని యలమందను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఇలా జరగడం దురదృష్టకరమని, అందరూ ధైర్యంగా ఉండాలన్నారు.

# ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికే పల్లెనిద్ర






' కౌశలం' కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ మొబైల్ యాప్స్‌ను వినియోగించే తీరుపై స్థానికులకు స్వయంగా కలెక్టర్ అవగాహన కల్పించారు.

**గ్రామ సమస్యలు ఇవీ...**

ఈ గ్రామంలో రెవెన్యూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, రీసర్వేలో భూవిస్తీర్ణంలో వ్యత్యాసాలు నమోదు కావడం జరిగింది. సదరం సర్టిఫికెట్ ఇప్పించాలి. ఈ ప్రాంతంలో ఉద్యాన పంటలు ఎక్కువగా పండిస్తున్నారు, రుణాలు విరివిరిగా ఇప్పించాలి. ఈ గ్రామానికి ఇప్పటివరకు బస్ సౌకర్యం లేదు. బస్ సౌకర్యం కల్పించాలి. ఈ గ్రామంలో తాగునీటి సమస్య ఉంది. పరిష్కరించాలి. ఈ గ్రామంలో అన్నీ రహదారులకు సిమెంట్ రోడ్లు ఉన్నాయి. సైడు కాలువలను నిర్మించాల్సిన అవసరం ఉంది. ఈ గ్రామంలో స్మశాన వాటిక ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. ఈ సమస్యల పరిష్కారానికి తక్షణమే దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని, అవసరమైన ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఆర్థికేతర సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు ప్రస్తావించిన రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. ముందుగా గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జాన్సన్, జడ్పీ సీఈవో చిరంజీవి, డిపిఓ వెంకటేశ్వరరావు, వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## తిరుమల వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న యువ నేత కందుల విగ్నేష్‌రెడ్డి



## ఇంధనపొదుపు మార్గదర్శి జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు " ఇంధన పొదుపు "లో భాగంగా శుక్రవారం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, మార్కాపురం జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత, జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు, జిల్లా డిఆర్ఓ ఎం శివరాంరెడ్డి, ఇతర జిల్లా అధికారులు, నియోజకవర్గ అన్ని శాఖల అధికారులు తమ సొంత వాహనాలు వదిలి మార్కాపురం నుండి రెండు బస్సుల్లో పొదిలికి విచ్చేసారు. ఈ సందర్భంగా ప్రజలు వారికి అభినందనలు తెలియజేశారు.

# 2025 డిఎస్సీలో జరిగిన అవకతవకల పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

### వైసీపీ జిల్లా అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 29)

2025 డిఎస్సీలో జరిగిన అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని వైసీపీ జిల్లా అధ్యక్షులు,దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి డిమాండ్ చేశారు. దగా డిఎస్సీ పై వైసీపీ విద్యార్థి పోరులో భాగంగా ఒంగోలులో విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మతో కలసి ఆయన పాల్గొన్నారు. అంబేద్కర్ భవనం నుంచి ప్రకాశం భవనం వద్ద గలా అంబేద్కర్ విగ్రహం వరకు పార్టీ నాయకులు కార్యకర్తలతో కలసి ర్యాలీ నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గతంలో ఎన్నడు లేని విధంగా 2025 లో జరిగిన డిఎస్సీలో భారీగా అవకతవకలు జరిగాయని ఆరోపించారు. ఏళ్ల తరబడి నిరీక్షించిన అభ్యర్థులను కూటమి ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. సొంత పార్టీ నేతలకు ఉద్యోగాలు ఇప్పించేందుకు డిఎస్సీ పెట్టారు అని విమర్శించారు. క్రీడలతో సంబంధం లేని వ్యక్తులకు స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు ఇచ్చారని అన్నారు. 2025లో జరిగిన డిఎస్సీ పై పూర్తి విచారణ జరిపించి నష్టపోయిన బాధితులకు న్యాయం చేయాలనికోరారు. కార్యక్రమంలో పార్టీ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, ఒంగోలు అసెంబ్లీ సమన్వయకర్త చుండూరి రవిబాబు, సిటీ ప్రెసిడెంట్ కటారి శంకర్, కాకుమాను రాజశేఖర్, వై వెంకటేశ్వరావు, రమణారెడ్డి, దుంపా రవణమ్మ, సావిత్రి రెడ్డి, విద్యార్థి విభాగం అధ్యక్షులు పల్నాటి రవీంద్రరెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





## విద్య యొక్క ప్రాముఖ్యత గురించి వివరించిన అంగన్వాడి కార్యకర్తలు

### గుండ్ల సముద్రం అంగన్వాడీ కేంద్రంలో కిశోరి వికాసం పై అవగాహన సదస్సు




(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, మే 29)

మండలంలోని గుండ్ల సముద్రం అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం జరిగిన కిశోరి వికాసం సమ్మర్ క్యాంపు లో భాగంగా సదస్సు నిర్వహించారు,ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా పిడిఓ దుర్గాప్రసాద్ పాల్గొని ప్రసంగించారు, పదవ తరగతి , ఇంటర్మీడియట్ ఆపై చదువులకు వెళ్లే విద్యార్థిని విద్యార్థులు కెరీర్ను ఎంచుకోవడంలో జాగ్రత్త వహించాలని కోరారు, విద్య వ్యాపార రంగాలలో రాణించాలని కూడా అన్నారు, పలువురు అంగన్వాడి కార్యకర్తలు ప్రసంగిస్తూ సామాజిక మరియు ఆర్థిక అసమానతలను తగ్గించడం ద్వారా విమర్శనాత్మకంగా ఆలోచించడానికి మరియు ప్రపంచాన్ని అర్థం చేసుకోవడానికి శక్తినిచ్చే జ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు, విలువలతో కూడిన విద్యను నేర్చుకోవాలని కూడా అన్నారు, ఈ కార్యక్రమంలో వీఆర్వో దినకరణ,అంగన్వాడీ కార్యకర్తలు సిహెచ్ వి రమణ, కేబి.ఎస్తేరు రాణి, కిషోరీ బాలికలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# కూచిపూడి నాట్యాన్ని నేర్పుతూ స్ఫూర్తిగా నిలుస్తున్న నాట్య గురువు కే లక్ష్మి



## తనకంటూ ఒక ప్రత్యేకమైన శైలితో కూచిపూడి విద్యార్థులను తీర్చిదిద్దుతున్న వైనం వరల్డ్ రికార్డ్ గుర్తింపు పొందిన నాట్యాలయం




(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, మే 29)

కూచిపూడి రంగంలో చిన్నారులకు కూచిపూడి నేర్పిస్తూ తనకంటూ ఒక విభిన్నమైన శైలిని ఏర్పరచుకున్నరు కూచిపూడి నాట్య గురువు కే లక్ష్మి. కూచిపూడి నాట్యాన్ని చిన్నారులకు నేర్పుతూ తనకంటూ ఒక ప్రత్యేకమైన శైలిని ఏర్పరచుకున్నారు. పొదిలిలో శ్రీ నటరాజ కూచిపూడి నాట్యాలయంలో శిక్షణ పొందుతున్న చిన్నారులు కూచిపూడి లో శిక్షణ పొందుతూ తమకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపుని తెచ్చుకుంటున్నారు నాట్య గురువు కే లక్ష్మి వద్ద శిక్షణ పొందుతున్న చిన్నారులు కూచిపూడి శ్లోకాలు మరియు పద్యాలు అలాగే జతులు అలాగే అసంయుక్త హస్తాలు, సంయుక్త హస్తాలు నేర్చుకుంటూ న్నారు కూచిపూడి నాట్య గురువుకే లక్ష్మి వద్ద శిక్షణ పొందుతున్న చిన్నారులు వివిధ చోట్ల ప్రదర్శనలు చేసి అందరికి స్ఫూర్తిగా నిలిచారు జనవరి 26 రిపబ్లిక్ డే నాడు ప్రకాశం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రదర్శన చేసిన చిన్నారులు జిల్లా కలెక్టర్ రాజాబాబు, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజుచే అభినందనలు పొందారు అంతేకాకుండా నాట్య గురువు కే లక్ష్మిని ప్రశంసించారు. కూచిపూడి నేర్చుకునే చిన్నారులకు సంస్కారం విలువలతో పాటు కూచిపూడి యొక్క గొప్పతనాన్ని కూడా వివరిస్తూ వారికి బోధన చేస్తున్నారు.. మహిళగా తనకంటూ ఒక అభివందమైన శైలిని ఏర్పరచుకొని కేవలం గతంలో ప్రధానమైన పట్టణాల్లో ఉన్నటువంటి కూచిపూడి నాట్యాన్ని చిన్నచిన్న పట్నాలలో కూడా నేర్పించడం జరుగుతుంది. అందుకోసం తన వంతు కృషి చేస్తున్నారు. శ్రీశైల దేవస్థానంలో వీరి శిష్య బృందం చేసిన కూచిపూడి నాట్యం అందర్నీ అదరించింది అంతేకాకుండా ఒంగోలు శ్రీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో భాగంగా నాటి గురువు ఒకే లక్ష్మి శిశు బృందం ప్రదర్శించిన కూచిపూడి అందరినీ అలరించింది. ఉన్నతాధికారులచే ప్రశంసలు పొందుతూ ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

ఓరియంట్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్....

అలాగే ప్రెస్టేజెస్ బుక్ ఆఫర్ రికార్డ్ మరియు ఓపెన్ ఇంటర్నేషనల్ వరల్డ్ రికార్డు గుర్తింపు పొందిన నాట్య గురువు గురువుకె లక్ష్మి ఇతరులకు స్ఫూర్తిదాయకమని చెప్పవచ్చు. కూచిపూడి రంగంలో విశేష కృషి చేస్తున్న వారికి అందించే ప్రతిష్టాత్మకమైన ఓరియంట్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ అందుకోవటం జరిగింది. కూచిపూడి నాట్య గురువు చెందిన కే లక్ష్మి జరిగింది ప్రకాశం జిల్లా మార్కాపురం జిల్లాల్లో పొదిలిలో కూచిపూడి నాట్యాన్ని నేర్పిస్తూ చిన్నారులను తీర్చిదిద్దుతున్నారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉండే చిన్నారులకు కూచిపూడి నాట్యాన్ని నేర్పించడం ద్వారా ఆదర్శంగా నిలుస్తున్నారు. చిన్న చిన్న పట్టణాల్లో సైతం నాట్యాలయాన్ని ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికి కూచిపూడి నేర్పాలని ఉద్దేశంతో చేస్తున్న కృషి ప్రశంసనీయం ఈ సందర్భంగా రికార్డ్ అందుకోవటం పట్ల కూచిపూడి నాట్య గురువు కె లక్ష్మిని పలువురు ప్రశంసించారు. సామాజికవేత్త, విద్యావేత్త, డాక్టర్ కొలకలూరి రవిబాబు, జర్నలిస్టులు షేక్ నాజిర్ అహ్మద్, సినీ గేయ రచయిత మధుర శ్రీ పలువురు కూచిపూడి నాట్య గురువులు ప్రశంసించారు. కూచిపూడి రంగంలో ఆసక్తి కలిగిన చిన్నారులకు కూచిపూడి నేర్పిస్తూ ఇతరులకు స్ఫూర్తిదాయకంగా నిలిచారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలలో వీరి నాట్యాలయమునకు చెందిన చిన్నారులు పాల్గొని అందరి ప్రశంసలు పొందుతున్నారు. శ్రీశైలం దేవస్థానంలో జరిగిన ఆస్థాన మండపంలో నాట్య గురువు కే లక్ష్మి ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న చిన్నారులు చక్కటి ప్రదర్శన చూపి ఇతరులకు స్ఫూర్తిదాయకంగా నిలిచారు. కూచిపూడి అనే సాంప్రదాయమైనటువంటి ఎంతో ఉన్నతమైన నాట్యన్ని ఆదరించటం అందరి బాధ్యత అని అన్నారు. ప్రతి ఒక్కరిలో నేర్చుకోవాలని తపన ఉండాలని అప్పుడే కూచిపూడి నాట్యం. ప్రతి ఒక్కరికి చేరువవుతుందని అన్నారు. తన వద్ద శిక్షణ నేర్చుకున్న చిన్నారులు మరియు వారి తల్లిదండ్రుల ప్రోత్సాహమే ద్వారా తనకు ఎంతటి గౌరవం లభించిందని అన్నారు. ప్రతి ఒక్కరిలో సృణాత్మకతను పెంపొందించే విధంగా వారిని ప్రోత్సహించాల్సిన అవసరం కూడా తల్లిదండ్రుల పై ఉందని అన్నారు. కూచిపూడి లాంటి ఉన్నతమైన నాట్యన్ని ప్రోత్సహించటం ద్వారా ఎందరికో స్ఫూర్తిదాయకంగా నిలిచారు. నాట్య గురువు కె లక్ష్మి మాట్లాడుతూ కూచిపూడి నేర్చుకోవాలనుకునే వారు 7780698718 నెంబర్ సంప్రదించాలన్నారు. ఆన్లైన్, ఆఫ్లైన్ ద్వారా కూచిపూడి నేర్పించటం జరుగుతుందన్నారు. కూచిపూడి నాట్యం నేర్చుకోవడం ద్వారా మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. చిన్నారులు చక్కటి ప్రతిభను కనబరుస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరిలో కూచిపూడి లాంటి ఉన్నతమైన నాట్యం నేర్చుకోవాలని ఆసక్తి ఉంటే అటువంటి వారు మంచి స్థితికి వెళ్తారన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ప్రోత్సహించాలన్నారు. అనంతరం నాట్య గురువు కే లక్ష్మిని ఆయన సన్మానించారు. పొదిలిలోని శ్రీ నటరాజ కూచిపూడి నాట్యాలయం రాష్ట్రస్థాయిలో ఉన్నతమైన కూచిపూడి నాట్యాలయంగా ఎదగాలని ఆకాంక్షించారు.







# సంక్షేమ సత్తా చూపారు..!

## టెన్త్, ఇంటర్ ఫలితాలలో సోషల్ వెల్ఫేర్ టాపర్లను సత్కరించిన మంత్రి స్వామి

### ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుంది
### అవకాశాలను వినియోగించుకోండి
### విద్యార్థులకు మంత్రి స్వామి పిలుపు




(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, మే 29)

ప్రతిభకు పేదరికం అడ్డు కాదని సంక్షేమ వసతి గృహాలలోని విద్యార్థులు నిరూపించారని రాష్ట్ర సాంఘక సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి చెప్పారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో 2025-26 విద్యా సంవత్సరంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శుక్రవారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో సత్కార కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి హాజరై, ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను, అవార్డులను అందజేసి అభినందించారు. హాస్టల్లను బలోపేతం చేయటంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లాకు చెందిన విద్యార్థులు తమ అద్భుతమైన విద్యా ప్రతిభతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.



**ఎస్ఎస్‌సీ జిల్లా టాపర్లు :** అంగిరేకుల అశోక్, ప్రభుత్వ ఎస్‌డబ్ల్యూ బాలుర హాస్టల్, దొనకొండ (577 మార్కులు), మాకం మాణిక్యరావు, ప్రభుత్వ ఎస్‌డబ్ల్యూ బాలుర హాస్టల్ 1, దొనకొండ (571 మార్కులు), హెచ్‌డబ్ల్యూవో మంత్రు నాయక్. అక్షయ, ప్రభుత్వ బాలికల హాస్టల్1, కందుకూరు (571 మార్కులు) హెచ్‌డబ్ల్యూఓ రమాదేవి.



**సీనియర్ ఇంటర్ జిల్లా టాపర్లు :**

గారిగాల ప్రశాంతి, ప్రభుత్వ ఎస్‌డబ్ల్యూ కళాశాల బాలికల హాస్టల్2, కందుకూరు (960 మార్కులు), గాల ప్రవల్లిక, ప్రభుత్వ కళాశాల బాలికల హాస్టల్-1, కందుకూరు (932 మార్కులు), హెచ్‌డబ్ల్యూవో విజయ లక్ష్మీ. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వీవీ నాయక్, సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టర్ లావణ్య వేణి, ప్రకాశం జిల్లా డిప్యూటీ డైరెక్టర్ ఎన్ లక్ష్మా నాయక్, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పలువురు ఉన్నతాధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి గాదె వెంకటరెడ్డి మృతి పట్ల ఎమ్మెల్యే ఏలూరి సంతాపం



(షణ్ముఖ వెలుగు, పర్చూరు, మే 29)

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి గాదె వెంకటరెడ్డి మృతి పట్ల ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సంతాపం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ ఆయన కన్నుమూయడం ఎంతో బాధాకరమని పేర్కొన్నారు. వెంకటరెడ్డి గారు సుదీర్ఘకాలం ప్రజా జీవితంలో కొనసాగుతూ ఎమ్మెల్యేగా, మంత్రిగా ప్రజల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేశారని ఎమ్మెల్యే ఏలూరి కొనియాడారు. ఆయన మరణం తెలుగు రాష్ట్రాల రాజకీయాలకు తీరని లోటని పేర్కొన్నారు.గాదె వెంకటరెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# విద్యార్థులు జీవన నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మే 29)

మండలంలోని మాలపాడు, చోట పాలెం గ్రామంలో శుక్రవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ రిజ్వాన ఆధ్వర్యంలో కిషోర వికాసం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రిజ్వానా మాట్లాడుతూ విద్యార్థు లకు విద్య తో పాటు జీవన నైపుణ్యాలు కూడా ముఖ్యమని అన్నారు. విద్యార్థులు చిన్న వయసు నుంచే మంచి అలవాట్లు అలవర్చుకుంటే భవిష్యత్తులో ఉన్నత స్థానానికి చేరుకోవచ్చని తెలిపారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసం సమయపాలన నాయకత్వ లక్షణాలు సమస్యలను ఎదుర్కొనే ధైర్యం ఇంటి జీవన నైపుణ్యాల ప్రాముఖ్యతను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకుడు ఉన్నం శ్రీనివాసరావు, వైద్య అధికారులు, అంగన్వాడీలు, ఆశాలు, తదితరులు పాల్గొన్నారు.

# ఋతు చక్ర పరిశుభ్రత పై అవగాహన



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, మే 29)

వైద్య ఆరోగ్య శాఖ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం కనిగిరి పట్టణంలోని శంఖవరం నందు అంతర్జాతీయ ఋతు చక్ర పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళల ఆరోగ్య రక్షణకు, సమాజంలో మహిళా సాధికారతకు ఋతు పరిశుభ్రత అత్యంత ముఖ్యమని డిప్యూటీ హెచ్‌ఈఓ ఎంవి విజయ భాస్కర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహిష్టు పరిశుభ్రత నిర్వహణపై ప్రతి ఒక్కరూ సరైన అవగాహన పెంపొందించుకోవాలని, ఋతుస్రావం అనేది సహజమైన జీవక్రియ మాత్రమేనని తెలిపారు. దీని పై సమాజంలో ఉన్న మూఢనమ్మకాలు, అపోహలు తొలగిపోవాల్సిన అవసరం ఉందన్నారు.గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ ఎం రమేష్ బాబు మాట్లాడుతూ జంక్, ఉప్పు అధికంగా ఉండే ఆహారాలు తినవద్దని పౌష్టికాహారం తీసుకోవాలని అవగాహన కలిగించారు. జాతీయ ఆరోగ్య మిషన్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లోని కౌమార బాలికలకు మహిళలకు తక్కువ ధరకే నాణ్యమైన శానిటరీ నాప్కిన్‌లు అందుబాటులో ఉన్నాయన్నారు. వాటిని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఎన్‌ఎం శైలజ, ఆశా కార్యకర్త అచ్చమ్మ, కిశోర బాలికలు, మహిళలు పాల్గొన్నారు.

# దారి చూపారు... టాపర్లను చేశారు..!

**సాంఘిక సంక్షేమ హాస్టళ్ళ అధికారులకు, ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు మంత్రి స్వామి ఘన సత్కారం**

**హాస్టళ్ళ బలోపేతం పై ప్రత్యేక దృష్టి**

**ప్రభుత్వం అన్ని విధాలా అండదండలు**

**సౌకర్యాలను వినియోగించుకోండి**

**విద్యార్థులకు మంత్రి పిలుపు**

**ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అధికారులకు ఆదేశం**







(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, మే 29)
రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 2025-26 విద్యా సంవత్సరంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శుక్రవారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో అట్టహాసంగా సత్కార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖామాత్యులు డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి ప్రతిభావంతులైన విద్యార్థులకు, ఉత్తమ పనితీరు కనబరిచిన అధికారులకు అవార్డులను అందజేశారు. విద్యార్థులకు సరైన మార్గ నిర్దేశం చేశారని అధికారులను, ప్రభుత్వం కల్పించిన అవకాశాలు సద్వినియోగం చేసుకొని టాపర్లుగా నిలిచారని విద్యార్థులను మంత్రి అభినందించారు. సంక్షేమ వసతి గృహాలను బలోపేతం చేసి అన్ని వసతులను కల్పించామని, ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం జిల్లాకు చెందిన సమర్థులైన అధికారులు ప్రత్యేక ప్రశంసలు అందుకున్నారు. సహాయ సాంఘిక సంక్షేమ అధికారులు పి శివ నాయక్ (గిద్దలూరు), కె రామకృష్ణరెడ్డి (బెస్తవారిపేట) తమ పరిధిలోని విద్యార్థుల విజయాల్లో కీలక పాత్ర పోషించారు. ముఖ్యంగా గిద్దలూరు పరిధిలోని కొమరోలు హాస్టల్ విద్యార్థులు 36కి 36, బెస్తవారిపేట పరిధిలో 26కి 26 మంది ఉత్తీర్ణత సాధించి వంద శాతం ఫలితాలను నమోదు చేశారు. హాస్టల్ సంక్షేమ అధికారులు ఎస్ రామ చంద్రరెడ్డి (ప్రభుత్వ బాలుర వసతి గృహం, కొమరోలు - 36/36 ఉత్తీర్ణత), సిహెచ్ స్వర్ణలత (ప్రభుత్వ బాలికల వసతి గృహం, బెస్తవారిపేట - 26/26 ఉత్తీర్ణత) తమ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి అవార్డులు అందుకున్నారు.

**పదవ తరగతి టాపర్లు :**
కంచర్లవారిపల్లి ప్రభుత్వ బాలుర వసతి గృహానికి చెందిన నేలటూరి జగదీశ్వర రెడ్డి (583 మార్కులు), కంభం 1 ప్రభుత్వ బాలుర వసతి గృహానికి చెందిన వడ్లమూడి జశ్వంత్ చౌదరి (581 మార్కులు) రాష్ట్ర స్థాయి గుర్తింపు పొందారు.

**ఇంటర్మీడియట్ టాపర్లు :**
ఎర్రగొండపాలెం ప్రభుత్వ సాంఘిక సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహానికి చెందిన బోయలపల్లి నయోమి (961 మార్కులు), బానావత్ నాగమణి బాయి (952 మార్కులు) అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించారు. ఈ సత్కార కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎంఎం నాయక్, సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ బి లావణ్యవేణి, మార్కాపురం జిల్లా డిప్యూటీ డైరెక్టర్ ఎన్ లక్ష్మా నాయక్, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పలువురు డిప్యూటీ డైరెక్టర్లు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కొరిశపాడులో శానిటేషన్ పనుల పై సంతృప్తి







(షణ్ముఖ వెలుగు, కొరిశపాడు, మే 29)
కొరిశపాడు గ్రామంలో శుక్రవారం డిపిఓ వెంకటేశ్వరరావు పర్యటించారు. గ్రామంలో జరుగుతున్న శానిటేషన్ పనులను ఆయన సెక్రటరీ దుర్గాతో కలిసి పరిశీలించారు. గ్రామంలో శానిటేషన్ పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామంలో ప్రతిరోజు పారిశుధ్య పనులు జరుగుతున్నట్లు సెక్రటరీ దుర్గా డిపిఓకు తెలియజేశారు. ఎక్కడ రాజీ పడకుండా గ్రామంలో మెరుగైన శానిటేషన్ పనులు జరుగుతున్నాయని ఆమె చెప్పారు. అనంతరం సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో డిపిఓ ప్రజల నుండి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి మండల పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ గ్రామంలో సిసి రోడ్లు, సైడ్ డ్రైన్స్, మరుగుదొడ్లు వంటి సమస్యలను డిపిఓ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాసరావు, స్పెషల్ ఆఫీసర్ శోభారాణి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం


**ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య**



(షణ్ముఖ వెలుగు, చీరాల, మే 29)
ప్రజల సమస్యల పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా దర్బార్ కార్యక్రమం శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య హాజరై ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించారు. ప్రజల సమస్యలను ఓపికగా విన్న ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కారం చూపించాలని సూచించారు. ఈ సందర్భంగా మొత్తం 31 అర్జీలు అందినట్లు ఎమ్మెల్యే తెలిపారు. వీటిలో ఇంటి నిర్మాణాలు మరియు ఇంటి స్థలాల కోసం 11 అర్జీలు, పింఛన్ల కోసం 15 అర్జీలు, ఇతర పలు సమస్యలపై 5 అర్జీలు వచ్చినట్లు పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే మాలకొండయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. =

## బడి పిలుస్తుంది కార్యక్రమంలో ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య





(షణ్ముఖ వెలుగు, చీరాల, మే 29)
ప్రతి చిన్నారి ప్రభుత్వ పాఠశాలలో చేరి విద్యాభ్యాసం చేయాలని చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పిలుపునిచ్చారు. పేరాల మసీద్ సెంటర్ నుంచి పేరాల మున్సిపల్ హైస్కూల్ వరకు విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'బడి పిలుస్తుంది-2026-27' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించిన ఎమ్మెల్యే, బాగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ప్రోత్సహించారు. ప్రతి బిడ్డకు విద్య హక్కు అని, బడి ఈడు వచ్చిన ప్రతి చిన్నారిని పాఠశాలలో చేర్పించడం 'బడి పిలుస్తుంది' కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ఉచిత పుస్తకాలు, బ్యాగులు, స్టేషనరీ వంటి సదుపాయాలను ప్రభుత్వం అందిస్తోందని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో ప్రభుత్వ పాఠశాలలు కీలక పాత్ర పోషిస్తున్నాయని చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని ఎమ్మెల్యే కోరారు. మెరుగైన సదుపాయాలు, నాణ్యమైన బోధనతో ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## వెట్టి నుంచి విముక్తి

## 10 మందికి రిలీఫ్ సర్టిఫికెట్లు ఇచ్చిన కలెక్టర్, జేసీ



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, మే 29)
దాదాపు 11 ఏళ్ల నుంచి సుబాబుల్ కర్ర నరికే పనిలో వెట్టిచాకిరి చేస్తున్న 10 మందికి కలెక్టర్ పి రాజాబాబు విడుదల కల్పించారు. శుక్రవారం కొరిశపాడు మండలం పి.గుడిపాడు గ్రామంలో నిర్వహించిన ' పల్లె నిద్ర ' కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారితో కలిసి రిలీఫ్ సర్టిఫికెట్లు అందించారు. వీరికి సంబంధిన వివరాలను అధికారులు ఈ సందర్భంగా వివరించారు. కొత్తపట్నం మండలం అల్లూరు గ్రామానికి చెందిన 3 గిరిజన కుటుంబాలు తాళ్లూరు మండలం వెలిగూరిపాడు గ్రామానికి చెందిన సుబాబులు తోట కలిగిన శ్రీనివాసులురెడ్డి అనే రైతు వద్ద వెట్టి చారికీ చేస్తున్నారు. 11 ఏళ్ల క్రితం వీరికి రూ.20 వేలు ఇచ్చి, ఆ డబ్బులను జమ చేసుకునే పేరుతో వీరితో వెట్టి చాకిరీ చేయిస్తున్నట్లు గిరిజన సంఘాల నాయకుల ద్వారా అధికారులు గుర్తించారు. అనంతరం బాధితులను విడిపించి, కలెక్టర్ ఆదేశాల మేరకు పునరావాస కల్పనకి చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జాన్సన్, డీపీవో వెంకటేశ్వరరావు, జెడ్పీ సీఈవో చిరంజీవి, ఇతర అధికారులు, యానాది మహా కూటమి రాష్ట్ర కమిటీ సభ్యుడు చేవూరి వెంకటేశ్వర్లు, గిరిజన ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు పేరం సత్యం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్ద ఎత్తున చర్యలు

## కలెక్టర్ ఎం విజయ సునీత







(షణ్ముఖ వెలుగు, పొదిలి, మే 29)

ప్రజా సమస్యల పరిష్క పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్యలు తీసుకుందని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత అన్నారు. శుక్రవారం పొదిలి మండల కేంద్రంలోని సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ విజయ సునీత మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ఒక నెల ఒక నియోజకవర్గం నాలుగు పర్యాయాల పిజిఆర్ఎస్‌లను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకున్నామని చెప్పారు. అందులో భాగంగా మార్కాపురం నియోజకవర్గ పరిధిలో గత రెండు శుక్రవారాలు మార్కాపురంలో నిర్వహించడం జరిగిందని మూడవ శుక్రవారం పొదిలి మండల కేంద్రంలో పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె చెప్పారు. జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజలకు వేగవంతంగా సమస్యలను పరిష్కరించడానికి వీలవుతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలను క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించి పరిష్క రించాలని ఆమె చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలను అర్జీదారుల తృప్తి మేరకు పరిష్కరించే దిశగా పనిచేయాలని ఆమె అధికారులకు సూచించారు. పొదిలి మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో మొత్తం 230 అర్జీలు వచ్చాయని వీటిలో రెవెన్యూ సంబంధించి న174 అర్జీలు నాన్ రెవిన్యూకి సంబంధం చి 56 అర్జీలు వచ్చాయని ఆమె చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొనటానికి మార్కాపురం జిల్లా కేంద్రంలో నుండి ఇంధన పొదుపు చర్యల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత, జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, జిల్లా అధికారులు తమ సొంత వాహనాలను విడిచిపెట్టి ప్రత్యేక బసులో మార్కాపురం నుండి పొదిలి పిజిఆర్ఎస్ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శివరామిరెడ్డి, మార్కాపురం రెవెన్యూ డివిజనల్ అధికారి పి ప్రభాకర్, జిల్లా పంచాయతీ అధికారి బాలు నాయక్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి బాలాజీ నాయక్, గృహ నిర్మాణశాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ మోహన్‌రావు, గనుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రవి ప్రసాద్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శనివారపు వెంకట సుబ్బమ్మ భౌతికకాయానికి పలువురి నివాళి




(షణ్ముఖ వెలుగు, కనిగిరి, మే 29)

కనిగిరి మండల జడ్పిటిసి మడతల కస్తూరిరెడ్డి అక్క శనివారపు వెంకట సుబ్బమ్మ ఆరోగ్య సమస్యతో స్వర్గస్తులైనారు. ఈ సందర్భంగా కనిగిరి జడ్పీటిసి మడతల కస్తూరిరెడ్డి ఆమె పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శనివారపు శిర్రరెడ్డి, శనివారపు వెంకటేశ్వర్లు, శనివారపు అంబిరెడ్డి, శనివారపు రమణారెడ్డి, ద్వారసాల శేసిరెడ్డి, దేవిరెడ్డి నారాయణరెడ్డి, పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కోదండ రామస్వామి ఆలయం 13వ వార్షికోత్సవం







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 29)

ఒంగోలులోని రాంనగర్ 8వ లైన్ కొలువై ఉన్న శ్రీ కోదండ రామస్వామి ఆలయం 13వ వార్షికోత్సవం లో భాగంగా శుక్రవారం శ్రీ కోదండ రామస్వామి ఆలయం వద్ద కోదండ రామస్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ , భక్త బృందం ఆధ్వర్యంలో శాంతి కళ్యాణ మహోత్సవం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సాయంత్రం నగరోత్సవం నిర్వహించారు. ఈ కళ్యాణం లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థిని, విద్యార్థులు తమ నైపుణ్యాన్ని పెంపొందించుకుని జీవితంలో స్థిరపడాలి

### కొండేపి సిడిపిఓ సుశీల దేవి



(షణ్ముఖ వెలుగు, కొండపి, మే 29)

కిషోర్ వికాసం సమ్మర్ క్యాంపులో భాగంగా కొండేపి మండలంలోని తూర్పుపాలెం అంగన్వాడి కేంద్రంలో కిషోర్ బాలికలకు బాలురకు, తల్లిదండ్రులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఐడిఎస్ సిడిపిఓ సుశీలదేవి ముఖ్య అతిథిగా పాల్గొని



ప్రసంగించారు. విద్య యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. జీవితములో తన యొక్క కెరియర్‌ను ఎలా మలుచుకోవాలి, మనకు ఇష్టమైనటువంటి విభాగంలో తన నైపుణ్యాన్ని పెంపొందించుకొని పబ్లిక్ ప్రైవేట్ పరిశ్రమ లేక యోగ పట్ల లేదంటే న్యూట్రిషన్ పట్ల ఎటువైపు ఆసక్తి ఉంటే ఆ విధంగా తన యొక్క నైపుణ్యతను పెంపొందించుకొవాలన్నారు. జీవితంలో స్థిరపడాకంటే ఇప్పటినుంచి తన కలలు నెరవేర్చుకోవాలనీ బాలికలు బాలురు కష్టపడి చదివి జీవితాల్లో స్థిరపడాలని కోరారు. ఆసక్తి ఉన్న రంగాల్లో రాణించాలని కొండేపిఎస్ ప్రాజెక్ట్ అధికారిని బి సుశీల దేవి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ విక్టోరియా రాణి, పంచాయతీ సెక్రెటరీ రామ్మోహన్, అంగన్వాడీ కార్యకర్తలు కిషోర్ బాలికలు, బాలురు తల్లితండ్రులు పాల్గొన్నారు. శిరీష తదితరులు పాల్గొన్నారు. అనంతపురం ర్యాలీ నిర్వహించారు.

## వరద కాలువల ఆధునికరణకు శ్రీకారం

### వర్షాకాలానికి ముందే కట్టల బలోపేతం
### పూడికతీత పనులు పూర్తి చేయాలి
### స్థానిక కమిటీలతో సమావేశాలు నిర్వహించి
### అంచనాలు సిద్ధం చేసి ప్రతిపాదనలు పంపండి
### ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశం

(షణ్ముఖ వెలుగు, మార్టూరు, మే 29)



రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని వరద ఉధృతి నుంచి పంటలను కాపాడేందుకు నియోజకవర్గ పరిధిలోని అన్ని వరద కాలువల ఆధునికరణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. పంట పొలాలకు ఎలాంటి ముప్పు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో ఇరిగేషన్ అధికారులు, స్థానిక రైతులు, డిస్ట్రిబ్యూటర్ కమిటీ ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో వరదకాలంలో కాలువల పరిస్థితి, కట్టల బలహీనత, పూడిక పేరుకుపోవడం వల్ల రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై విస్తృతంగా చర్చించారు. నియోజకవర్గంలోని ప్రధాన, ఉప కాలువలన్నింటినీ పరిశీలించి అత్యవసరంగా చేపట్టాల్సిన పనులపై అంచనాలు రూపొందించాలని ఎమ్మెల్యే సూచించారు. కాలువల్లో పేరుకుపోయిన పూడికను వెంటనే తొలగించడం, దెబ్బతిన్న కట్టలను బలోపేతం చేయడం, నీటి పారుదల వ్యవస్థను ఆధునికీకరించడం ద్వారా వర్షాకాలంలో ముంపు సమస్యలు తలెత్తకుండా చూడాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రత్యేకంగా స్థానిక కమిటీలు, డిస్ట్రిబ్యూటర్ కమిటీలతో ఇరిగేషన్ అధికారులు ప్రత్యక్ష సమావేశాలు నిర్వహించి సమస్యలను గుర్తించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. గ్రామాల వారీగా అవసరాలను నమోదు చేసి ప్రాధాన్యత క్రమంలో అంచనాలు సిద్ధం చేయాలని సూచించారు. రైతుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని పనుల ప్రతిపాదనలు రూపొందించాలని తెలిపారు.పంట పొలాలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా ముందస్తు ప్రణాళికతో పనులు చేపట్టాలని, అవసరమైతే అత్యవసర చర్యల కోసం ప్రత్యేక బృందాలను సిద్ధంగా ఉంచాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పనుల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు.అంచనాలు పూర్తయ్యిన వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిధుల మంజూరుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. వరద కాలువల అభివృద్ధితో సాగునీటి సరఫరా మెరుగుపడటంతో పాటు వర్షాకాలంలో ముంపు సమస్యలు తగ్గుముఖం పడతాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో ఇరిగేషన్ శాఖ అధికారులు, రైతు ప్రతినిధులు, డిస్ట్రిబ్యూటర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన ఫాతిమాను సన్మానించిన కలెక్టర్ ఎం విజయ సునీత



(షణ్ముఖ వెలుగు, పొదిలి, మే 29)

రాష్ట్రస్థాయిలో ఇంటర్ ఫలితాల్లో ఫస్ట్ ర్యాంక్ సాధించిన పొదిలికి చెందిన మహమ్మద్ రాహేర ఫాతిమాను జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత, ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి అభినందించారు. పొదిలి వివేకానంద జూనియర్ కళాశాలలో చదువుకుంటూ రాష్ట్రస్థాయిలో ఇంటర్ ఫలితాల్లో 993మార్కులు సాధించి స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన ఫాతిమాను శుక్రవారం సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ లో ప్రత్యేకంగా అభినందించారు. ఫాతిమా మరిన్ని ఉన్నత చదువులు అభ్యసించాలని వారు ఈ సందర్భంగా కొనియాడారు.

## జనగణన గృహ జాబితా కార్యక్రమం దాదాపు పూర్తి మున్సిపల్ కమీషనర్ పర్వతనేని శ్రీధర్



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, మే 29)

కనిగిరి పురపాలకసంఘం పరిధిలో జరుగుతున్న జనగణన గృహ జాబితా కార్యక్రమం 79 మంది ఎన్యూమరేటర్ల కృషితో 90 హౌస్ లిస్టింగ్ బ్లాకులలో దాదాపు పూర్తయినట్లు మున్సిపల్ కమీషనర్ పర్వతనేని శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమీషనర్ శ్రీధర్ మాట్లాడుతూ జనగణన గృహ జాబితా కార్యక్రమం పూర్తి చేయుటకు 30.05.2026 చివరి తేదీగా నిర్ణయించబడినందున, ఇప్పటివరకు ఏవైనా కారణాల వల్ల తమ ఇంటి వివరాలు నమోదు కాకపోయిన పౌరులు వెంటనే స్పందించి తమ గృహ గణనను పూర్తి చేసుకోవాలని కోరారు. ఇప్పటి వరకు ఎన్యూమరేటర్ మీ ఇంటిని సందర్శించకపోయినా, లేదా మీ ఇంటి వివరాలు నమోదు కాలేదని భావించినా, వెంటనే కనిగిరి పురపాలకసంఘము కార్యాలయం లేదా క్రింది హెల్ప్‌లైన్ నంబర్లను సంప్రదించగలరు.కనిగిరి పురపాలకసంఘము సెన్సస్ హెల్ప్ లైన్ నంబర్ 8985256626 జనగణన కార్యక్రమం దేశ అభివృద్ధికి, ప్రణాళికల రూపకల్పనకు అత్యంత కీలకమైనదని, ప్రతి కుటుంబం తమ వివరాలను నమోదు చేయించుకొని ఈ బృహత్తర కార్యక్రమానికి సహకరించాలని మున్సిపల్ కమీషనర్ విజ్ఞప్తి చేశారు.

# మహానాడులో రాష్ట్రంలో 4వ స్థానంలో నిలిచిన కందుకూరు

## ఎమ్మెల్యే ఇంటూరికి హృదయపూర్వక ధన్యవాదాలు - మర్రి బోయిన

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మే 29)**

ఈ నెల 27, 28 తేదీలలో జరిగిన అపూర్వమైన పండుగ మహానాడు స్వర్గీయ నందమూరి తారక రామారావు 103వ జయంతి పురస్కరించుకొని రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ నాయుకులు, కార్యకర్తలు, అభిమానులు ఎంతో ఉత్సాహంతో సంబరాలు జరుపుకున్నారు. మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోతున్నారు. రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు, ఆడపడుచులకు శక్తి (ఉచిత బస్సు) కరువు కాటకాలు లేకుండ చేసి, ఏ ఒక్క రైతు బాధ పడకుండ గిట్టుబాటు ధరలు కల్పించి, ఐటి రంగాన్ని అభివృద్ధి చేస్తూ నిరుద్యోగి సమస్య లేకుండా ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల జేసింది. గత ప్రభుత్వం రాష్ట్రని భ్రష్టు పట్టిచ్చి 11 సీట్లుతో అడ్రాసు లేకుండ పోయింది. మన యువకిశోర్ ఐటి మంత్రి నారా లోకేష్ యొక్క సహాయ, సాకారాలతో కందుకూరు నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి వైపు పయనిస్తున్నది .ఒక ప్రక్క సోషల్ వర్క్, ఒకపక్క ఆధ్యాత్మిక విషయంలోనూ ఎంతో నైపుణ్యంతో అందరిని ఒప్పించి మెప్పించి కందుకూరిని ముందుకు తీసుకుపోతున్న మన ప్రియతమ నాయకులు ఇంటూరి నాగేశ్వరావు, కందుకూరు నియోజకవర్గంలో ప్రజలు ఎలాంటి నిరుద్యోగ సమస్యతో ఇబ్బంది పడకుండా ఇండస్ట్రియల్ హబ్బు



తీసుకొచ్చి అనేక రంగాల్లో ఉద్యోగ కల్పన కల్పిస్తున్నటువంటి నాయకులు నాగేశ్వరావు విద్యారంగంలో, వైద్యరంగంలో అనేక అభివృద్ధి కార్య క్రమాలు చేయటం జరిగింది. ఈ రెండు సంవత్సరాలలో అంతకుముందు గుంటుపడి ఉన్నటువంటి పనులన్నిటిని కూడా శ్రద్ధగా నియోజకవర్గంపై పెట్టి ఇష్టపూర్వకంగా అభివృద్ధి పథంలో నడుపుతున్నటువంటి ఎమ్మెల్యే నాగేశ్వరావును ప్రజలంతా కూడా మరల నాగేశ్వరరావు కావాలి, రావాలి అనే విధంగా ప్రతి ఒక్కరి నోట ఈ మాట వినబడడం జరుగుతుందన్నారు. అందుచేతనే మహానాడు కార్యక్రమంలో రాష్ట్ర మొత్తం మీద కందుకూరు నియోజకవర్గం నాలుగో స్థానంలో నిలబడటం అంటే నియోజకవర్గ ప్రజల యొక్క అభిప్రాయాన్ని ముఖ్యమంత్రికి ఈ విధంగా తెలియజేయడమే అని అన్నారు. ఉలవపాడు మండలంలో జరిగిన మహానాడు సంబరాలకు అనూహ్యమైన స్పందన రావటం వైసిపి నాయకులు ముక్కు మీద వేలు వేసుకున్నారు. ఈ మహానాడు కార్యక్రమానికి విచ్చేసినటువంటి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు అందరికీ కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా చేసి, ఒక క్రమశిక్షణతో అందరినీ సమన్వయం పరుచుకుంటూ విజయ కేతనం ఎగరవేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి మండలం తరుపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

### అస్వస్థతకు గురైన వైకాపా పట్టణ అధ్యక్షుడు సుందర రామిరెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి





**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, మే 29)**

బద్వేల్ మున్సిపాలిటీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుర్రంపాటి సుందర రామిరెడ్డిని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పరామర్శించారు. ఇటీవల అస్వస్థతకు గురైన సుందర రామిరెడ్డి కడపలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది, ప్రస్తుతం బద్వేల్‌లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కల్లూరు రమణారెడ్డి శుక్రవారం ఆయన నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యులు సూచించిన జాగ్రత్తలను తప్పనిసరిగా పాటించాలని, ఆయన త్వరగా పూర్తి ఆరోగ్యంతో కోలుకోవాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కల్లూరి రమణారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు సరస్వతమ్మ, యోగానంద రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, వీరారెడ్డి, బెల్లం సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### "ఆపరేషన్ దండాయన" ను ప్రారంభం



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 29)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళలు, బాలికల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యతనిస్తూ, మహిళలపై జరుగుతున్న నేరాలలో నేరస్తులకు త్వరితగతిన శిక్షలు పడేలా ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆధ్వర్యంలో మహిళా, శిశు భద్రత విభాగం ఐజీపీ బి రాజకుమారి పర్యవేక్షణలో 'స్పీడ్ ట్రయల్ మానిటరింగ్ విధానాన్ని ఏపీ పోలీస్ శాఖ పకడ్బందీగా అమలు చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, గృహ హింస, పోక్సో కేసుల్లో తదితర నేరస్తులపై నిఘాకు , నేరాల నియంత్రణకు శక్తి కార్యక్రమలలో భాగంగా "ఆపరేషన్ దండాయన" ను ప్రారంభిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించడమైనది. మహిళలపై జరిగే నేరాలపై సత్వర విచారణ, నేరస్తులకు కఠిన శిక్షలు విధించడం, నేరస్తుల కదలికలపై నిఘా పెట్టడం ఈ ఆపరేషన్ ప్రధాన లక్ష్యం. ఈ మేరకు అన్ని యూనిట్ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. మహిళలపై నేరాలకు సంబంధించిన ప్రతి కేసులో 60 రోజుల్లోగా చార్జిషీట్ దాఖలు చేయాలని, సంచలన కేసులను ఫాస్ట్ ట్రాక్ కోర్టులకు బదిలీ చేసి శిక్షలు విధించాలి అని స్పష్టం చేశారు. బాధిత మహిళలకు ఎన్జీవోల సహకారంతో కౌన్సెలింగ్, న్యాయ సహాయం అందించడంతో పాటు, పునరావృత నేరస్తులు, అనుమానితుల పై సెక్సువల్ అఫెండర్ షీట్లు తెరవాలని ఆదేశించారు. నిరంతరం నిఘా ఉంచాలని చెప్పారు. దీర్ఘకాలిక పెండింగ్ కేసులను పునఃపరిశీలించి ప్రాధాన్యతగా చార్జిషీట్లు దాఖలు చేయాలని, ప్రజల భాగస్వామ్యంతో ' నైబర్హుడ్ వాచ్' అమలు చేస్తూ, జియోటాగింగ్ ద్వారా నిఘా పెంచాలని సూచించారు. నేరస్తుల్లో పరివర్తన తీసుకొచ్చేందుకు సామాజిక కార్యకర్తలతో "పరివర్తన సదస్సులు" నిర్వహించాలని, ప్రింట్,ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా ద్వారా విస్తృత అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఇటీవల నమోదైన కేసుల్లో వచ్చిన తీర్పులను పాఠశాలలు, కళాశాలల్లో ప్రచారం చేయడం ద్వారా ప్రజల్లో చట్టంపై భయం కల్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర డిజీపీ హరీష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ మహిళల పై నేరాల విషయంలో మా వైఖరి, కన్విక్షన్ బేస్డ్ పాలసీ నినాదంతో నిందితులు ఎంతటి ప్రభావశీలులైనా కఠినంగా శిక్షిస్తాం. ప్రతి బాధితురాలికి న్యాయం జరిగే వరకు " ఆపరేషన్ దండాయన" నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు. మహిళా భద్రత కోసం చేపట్టిన ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని, ఎలాంటి నేరాన్ని ఉపేక్షించవద్దని ఏపీ డీజీపీ పోలీస్ శాఖకు ఆదేశించారు.

# జమ్మూకాశ్మీర్ క్యాంప్‌లో సత్తాచాటిన క్విస్ ఎన్ సీసీ విద్యార్థి అభిషేక్


## మౌంటేయినింగ్ క్యాంప్‌లో పాల్గొన్న అభిషేక్

## అభినందించిన యాజమాన్యం



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 29)**

ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏఐడీఎస్ విభాగానికి చెందిన ఉంగరాల జాషువా అభిషేక్ అద్భుతమైన అవకాశాన్ని పొందాడు. జమ్మూకాశ్మీర్ లో జరిగిన స్పెషల్ అడ్వెంచర్ కోర్స్ లో పాల్గొని సత్తాచాటాడు. ప్రకాశం జిల్లా నుంచి కేవలం అభిషేక్ మాత్రమే ఈ క్యాంప్ కి ఎంపికయ్యాడు. మే 14 నుంచి 23 వరకు జరిగిన మౌంటెయినింగ్ స్పెషల్ క్యాంప్ లో పాల్గొన్న అభిషేక్ మౌంటేయినింగ్, హిల్ క్లైంబింగ్, 100 మీటర్స్ స్విమ్మింగ్, టెంట్ పిచ్చింగ్ తదితర అంశాల్లో శిక్షణ పొందాడు. జిల్లా స్థాయిలో పలు అంశాల్లో వివిధ అంశాల్లో ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి శిక్షణలో పాలుపంచుకునే అవకాశాన్ని దక్కించుకున్నాడు అభిషేక్. ఈ సందర్భంగా అభిషేక్ ని క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీ గాయత్రి దేవి ప్రశంసించారు. ఎన్ సీసీ క్యాడెట్లు మరిన్ని విజయాలు సాధించాలని, దేశభక్తిని పెంపొందించుకుని, క్రమశిక్షణతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. విద్యార్థిని అభినందించిన వారిలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు, ఏఐఎమ్ హెచ్ వోడీ డాక్టర్ లక్ష్మీ వరప్రసాద్, స్టూడెంట్స్ అసోసియేట్ డీన్ డాక్టర్ వాసుబాబు, ఎన్ సీసీ కేర్ టేకర్ శ్రీ నీలయ్ తదితరులు ఉన్నారు. ఈ క్యాంప్ లో తను అనేక విషయాలను బాగా అవగాహన కలిగిందని, ఎన్ సీసీని ప్రోత్సహిస్తూ, తాము క్యాంప్ లకు వెళ్లేందుకు ప్రోత్సహిస్తున్న యాజమాన్యానికి అభిషేక్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.




క్విస్ కళాశాలలో శిక్షణ శిబిరం

క్విస్ కళాశాలలో జరుగుతున్న ఎన్‌సీసీ ఏటీసీ, స్పెషల్ యాన్యువల్ ట్రైనింగ్ క్యాంప్ లో ఎన్ సీసీ క్యాడెట్లకు వివిధ అంశాలపై శిక్షణ అందిస్తున్న విషయంలో తెలిసిందే. దాంట్లో భాగంగా సీపీఆర్ చేసి వ్యక్తి ప్రాణాలు కాపాడటంపై ప్రత్యేక శిక్షణ అందించారు. సహాయక చర్యల్లో పాల్గొనే సమయంలో సీపీఆర్ చేయడం తెలిసి ఉంటే ఎన్నో ప్రాణాలు కాపాడొచ్చు అందుకే క్యాంప్‌లో భాగంగా ఎన్‌సీసీ విద్యార్థులకు దీని పై శిక్షణ అందించారు.

# ఇస్లాంపేటలో కిశోరి వికాసం కార్యక్రమం

## బాలికలకు విద్య ప్రాముఖ్యత పై అవగాహన కల్పించిన సిడిపిఓ ఝాన్సీ

**(షణ్ముఖ వెలుగు, చీరాల, మే 29)**

ఇస్లాంపేటలో శుక్రవారం నిర్వహించిన "కిశోరి వికాసం" కార్యక్రమం బాలికల్లో చైతన్యం నింపింది. బాలికల సమగ్ర అభివృద్ధి, విద్య ప్రాధాన్యత, స్వయం సాధికారత లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిడిపిఓ ఝాన్సీ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో విద్యకు ఉన్న ప్రాముఖ్యతను బాలికలకు వివరించారు. చదువుతోనే ఉన్నత లక్ష్యాలను సాధించగలమని, ప్రతి బాలిక విద్యను ఆయుధంగా తీసుకొని జీవితంలో ముందుకు సాగాలని ఆమె సూచించారు. బాలికలు ఆత్మవిశ్వాసంతో చదువులో రాణించి సమాజంలో మంచి స్థానాన్నిసంపాదించాలన్నారు. ప్రభుత్వం బాలికల విద్యాభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే బాల్య వివాహాలు, చదువు మానివేత వంటి సమస్యలపై కూడా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ గ్లోరీ సబిత, స్కిల్ డెవలప్మెంట్ కోఆర్డినేటర్ హారిక పాల్గొని బాలికలకు వ్యక్తిత్వ వికాసం, నైపుణ్యాభివృద్ధి, ఆరోగ్య పరిరక్షణ వంటి అంశాలపై సూచనలు చేశారు. కార్యక్రమంలో బాలికలు ఉత్సాహంగా పాల్గొని పలు సందేహాలను నివృత్తి చేసుకున్నారు.




On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# నందమూరి తారక రామారావుకి పాలాభిషేకం చేసిన మహిళలు













**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 29)**

మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించడంతో నందమూరి తారక రామారావుకి పాలాభిషేకం చేసిన మహిళలు చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని మహాసభలో తీర్మానం చేయటం హర్షనీయమని అందుకు పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్‌కు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలుగుదేశం పార్టీ మహిళా నేతలు దర్శి నియోజకవర్గ ఇన్ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ముప్పవరపు సుచిత్ర వీరయ్య చౌదరి, సాంస్కృత విభాగం చైర్మన్ తేజస్వినులు అన్నారు. నగరంలోని ఎన్టీఆర్ భవన్ లో 33% రిజర్వేషన్ శ్రీ శక్తి పథకం ద్వారా ప్రవేశపెట్టిన తీర్మానా ఇన్ని స్వాగతిస్తూ మహిళలు ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేక కార్యక్రమం చేపట్టారు. స్వర్గీయ నందమూరి తారకరామారావు ఆనాడు మహిళలకు సమాన హక్కు కల్పించాలని అదేవిధంగా కేంద్రంలో మహిళలకు 33% రిజర్వేషన్ చట్టం తెచ్చారని పార్లమెంట్లో ఆమోదించిన ఆమోదించకపోయిన రాష్ట్రంలో అమలు చేసి తీరుతామని చెప్పటం తెలుగుదేశం పార్టీ మహిళలకు ఇచ్చిన గౌరవం అని అన్నారు. ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి సూచన మేరకు ఈ కార్యక్రమం చేపట్టమని అన్నారు. బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు మాజీ మేయర్ గంగాడ సుజాత,రావుల పద్మజ, ఆర్ల వెంకటరత్నం, కే. కుసుమ కుమారి,బి. అరుణ రెడ్డి, అనంతమ్మ, ఉప్పలపాటి నాగేంద్రం, టి. రమాదేవి, తెలుగు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## డ్రైనేజీలలో పూడికతీత పై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**జిల్లా కలెక్టర్ పి రాజాబాబు**





**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, మే 29)**

పారిశుద్ధ్యం ముఖ్యంగా డ్రైనేజీలలో పూడికతీతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అధికారులను ఆదేశించారు. ' ఆపరేషన్ క్లీన్ స్వీప్ ' కార్యక్రమ నిర్వహణ తీరుపై పురపాలక శాఖ ప్రిన్సిపుల్ సెక్రటరీ సురేష్ కుమార్ శుక్రవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, మునిసిపల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రకాశం భవనం నుంచి కలెక్టర్ తో పాటు ఒంగోలు మున్సిపల్ అధికారులు ఇందులో పాల్గొన్నారు. అనంతరం నగరంలో పారిశుధ్య నిర్వహణపై మున్సిపల్ అధికారులతో కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించారు. ' ఆపరేషన్ క్లీన్ స్వీప్ ' కార్యక్రమంలో భాగంగా ఈనెల 30వ తేదీ నుంచి జూన్ 5వ తేదీ వరకు డ్రైనేజీల శుభ్రతపై దృష్టి పెట్టాలని ప్రభుత్వం నిర్దేశించినందున అవసరమైతే కార్మికులను రోజువారీ ప్రాతిపదికపై అయినా తీసుకుని ఒక ఉద్యమ తీరుగా ఈ పనులను చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ' స్వచ్ఛ సర్వేక్షన్ ' కార్యక్రమంలో భాగంగా నెలరోజులపాటు చేపట్టే పారిశుధ్య నిర్వహణ కార్యక్రమాలను వీడియో, ఫోటోలు తీయించాలని ఆయన చెప్పారు. పరిశుద్ధ నిర్వహణ కార్యక్రమాల అనంతరం స్థానిక ప్రజల నుంచి కూడా అభిప్రాయాలను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమాల పట్ల ప్రజల్లో సంతృప్తి ప్రకటమే లక్ష్యంగా పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రోడ్ల మరమ్మతు పనులకు కూడా త్వరగా టెండర్లను పిలవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కమిషనర్ వెంకట కృష్ణయ్య, అసిస్టెంట్ కమిషనర్ రాంభూపాల్‌రెడ్డి, మున్సిపల్ ఇంజనీర్ ఐషయ్య, హెల్త్ ఆఫీసర్ వైష్ణవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రజల సంతృప్తి మేరకు పని చేయడమే అధికారుల లక్ష్యం

**జిల్లా కలెక్టర్ పి రాజాబాబు**



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 29)**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రజల సంతృప్తి మేరకు పని చేయడమే అధికారుల లక్ష్యమని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ పి రాజాబాబు టెలి కాన్ఫెరెన్స్ నిర్వహించి సానుకూల ప్రజాభిప్రాయం (ఐవిఆర్ఎస్ కాల్స్ పై), ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తుల పరిష్కార పురోగతి, జిల్లా లో చేపడుతున్న జనగణన ప్రక్రియ పురోగతి, రీ సర్వే, స్కూల్ ఎన్రోల్మెంట్, పిఎం కుసుం, పిఎం సుర్యఘర్, పెన్షన్స్ పంపిణీ, హౌసింగ్ ప్రోగ్రాం, జల ధార- జల హారతి తదితర అంశాల పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రజల సంతృప్తి మేరకు అధికారులు పనిచేయాల్సి ఉందని స్పష్టం చేసారు. ఐవిఆర్ఎస్ సర్వేలో సైతం కొంత వెనుకబాటు కనబడు తుందని దాన్ని సరి చేసుకోవాలన్నారు. ఐవిఆర్ఎస్ కాల్స్ పై ప్రజల్లో పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమంలో వచ్చిన ప్రతి వినతిని నిర్దిష్ట గడువులోగా పరిష్కరించేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎటువంటి నిర్లక్ష్యానికి తావులేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. జిల్లాలో స్పెషల్ ఎన్రోల్మెంట్ డ్రైవ్ చేపట్టి బడి ఈడు పిల్లలు బడిలో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా లో చేపట్టిన జనగణన ప్రక్రియను ఎలాంటి పోరాపాట్లుకు తావివ్వకుండా పటిష్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్, సెన్సస్ అధికారులను ఆదేశించారు. జనగణనలో ప్రతి ఒక్కరి వివరాలు కచ్చితంగా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. వర్షం ద్వారా కురిసే ప్రతి నీటి చుక్కను సంరక్షించుకోవడం జలధార-జలహారతి కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని, ఈ కార్యక్రమం కింద చేపట్టే పనులు నాణ్యతా ప్రమాణాలు పాటించి పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పియం సూర్య ఘర్ పథకంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టి నిర్దేశించిన లక్ష్యాలను సాధించేలా చర్యలు తీసుకోవాలన్నారు.


## మిరియంకు పరామర్శ



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మే 29)**

139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు ఇటీవల హార్ట్ సమస్యతో బాధపడుతూ మూడు వాల్స్ దెబ్బతిని ఇబ్బందికరంగా ఉన్న సందర్భంలో ఒంగోలు హాస్పిటల్ నందు చికిత్స చేయించుకుని ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న భారత చైతన్య యువజన పార్టీ ప్రకాశం జిల్లా కన్వీనర్ చల్ల హరి, యాదవ జేఏసీ జిల్లా నాయకులు దూళ్ల అప్పారావు, ఎంఆర్పిఎస్ నాయకులు రాజబాబు, జిల్లా బీసీ నాయకులు రాము, శివ, తదితరులు కరేడు గ్రామానికి వచ్చి మిరియం శ్రీనివాసులను పరామర్శించి త్వరగా కోలుకుని ప్రజా ఉద్యమాల్లో మమేకం కావాలని ఆకాంక్షించారు.

## 15 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, మే 29)**

యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 15 మంది కి రూ.14 లక్షల 14 వేల 621 రూపాయల విలువ చేసే చెక్కులను లబ్ధిదారులకు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు అందజేశారు. యర్రగొండపాలెంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈ చెక్కులను అందజేశారు. వివిధ రకాలైన ఆరోగ్య సమస్యలతో ప్రవేటు వైద్యశాల లో చికిత్స లు పొందిన వీరు, ఎరిక్షన్ బాబు వద్దకు వెళ్ళి చికిత్స ^ు సంబంధించిన వివరాలు అందించి సహాయం కోరడంతో ఆయన వీరందరికీ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందేలా చేసారు. ఈ కార్యక్రమంలో వచ్చిన చెక్కులను టిడిపి కార్యాలయం లో 15 మందికి అందించారు. దీంతో లబ్ధిదారులు చంద్రబాబు నాయుడు, ఎరిక్షన్‌బాబు కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు, మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల వెంగల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంతృప్తి మేరకు పూర్తిస్థాయిలో పనిచేయడమే అధికారుల లక్ష్యం

**జిల్లా కలెక్టర్ విజయ సునీత**





**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, మే 29)**

ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలు పూర్తిస్థాయిలో అమలు చేసి ప్రజలను పూర్తిస్థాయిలో సంతృప్తి పరచడమే అధికారుల లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత అన్నారు. స్థానిక కలెక్టరేట్లో శుక్రవారం 'పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్' పై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఐవిఆర్ఎస్ సర్వేల్లో కొన్ని శాఖలు ఇంకా వెనుకబడి ఉన్నాయని తెలిపారు. వీటిపై ప్రజల్లో సంతృప్తికరంగా సమాధానాలు రావడం లేదన్నారు. జిల్లాలో కొన్నిచోట్ల రెవెన్యూ సిబ్బంది విధులకు సరిగా హాజరు కావడం లేదని, అదేవిధంగా వారికి వచ్చే సమస్యలను పెండింగ్లో ఉంచుతూ వారికి కావాల్సిన విధంగా రికార్డులు మార్చుకోవడం వంటివి చేస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. మేజర్ సమస్యలు వస్తే వెంటనే స్పందించాలని ప్రజలతో మర్యాద పూర్వకంగా ప్రవర్తించాలని సూచించారు. మైనింగ్, ఇసుక, త్రాగునీరు, పారిశుద్ధ్యం ఆర్టీసీ వంటి శాఖలు వెనుకబడి ఉన్నాయని తెలిపారు. ఏపీఎస్‌ఆర్టీసీ సిబ్బంది ప్రయాణికులతో చాలా దురుసుగా ప్రవర్తిస్తున్న విషయం ఐ వి ఆర్ ఎస్ సర్వేలో వెల్లడవుతుందన్నారు. జిల్లాలోని ఆర్టీసీ అధికారులు బస్టాండ్ల శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మంచినీటి ట్యాంకుల దగ్గర అశుభ్రంగా లేకుండా ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా పెన్షన్లు, అన్నా క్యాంటీన్లపై ప్రజల్లో 90 శాతం సంతృప్తి రావాలన్నారు. అన్ని శాఖల సమన్వయంతో జిల్లాను ముందు వరుసలో నిలిపేందుకు కృషి చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు, గృహ నిర్మాణశాఖ పిడి మోహన్‌రావు, జిల్లా రవాణాశాఖ అధికారి రాంబాబు, మైక్రో ఇరిగేషన్ పిడి జెన్నమ్మ, డిఎల్‌డిఓ బాలు నాయక్, జిల్లా ఇన్‌ఛార్జి వ్యవసాయ అధికారి బాలాజీ నాయక్, ఐసిడిఎస్ ఇంచార్జి పిడి పద్మావతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.